APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 29- 07- 2025 | సంపుటి : 15 | సంచిక : 346 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



బనకచర్ల పనులు చేపట్టలేదు

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

## పాక్‌తో కాల్పుల విరమణలో మూడో వ్యక్తి లేడు

### ట్రంప్ జోక్యంపై పరోక్షంగా లోక్‌సభకు జైశంకర్ వివరణ



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** భారత్–పాక్ మధ్య ఇటీవల జరిగిన కాల్పుల విరమణలో అమెరికా ప్రమేయం ఎంత మాత్రం లేదని కేంద్ర విదే శాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారం ప్రత్యేక చర్చలో జైశం కర్ పాల్గొంటూ కాల్పుల విరమణకు సంబంధించి ప్రధా న మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణలు జరగలేదని చెప్పారు. అమెరికా మధ్యవర్తిత్వంపై వస్తున్న ఊహాగానా లను కొట్టివేశారు. ఏప్రిల్ 22– జూన్ 17 మధ్య ప్రధా నమంత్రి మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ కాల్ సంభాషణలు జరగలేదని

మిగతా 2వ పేజీలో..

### ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

- మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది
- ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి
- పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం
- మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం
- లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్





### కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

- పహల్గామ్ ఉగ్రవాదుల హతం
- నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టినట్లు సమాచారం

**శ్రీనగర్- నీలగిరివార్త :** జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)'

మిగతా 2వ పేజీలో..



## 'సిగాచీ'తో సీఎం లాలూచీ

- సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం
- కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు
- కుటుంబాలతో కలసి కలెక్టరేట్ వద్ద హరీష్ నిరసన

**సంగారెడ్డి- నీలగిరివార్త :** సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించు కోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటుంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటుంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్‌రావు

మిగతా 2వ పేజీలో..



## మీనాక్షి నటరాజన్ పాదయాత్ర!

- ముందు ఖరారు చేసిన నియోజకవర్గాల్లో 8 నుండి 10 కిలోమీటర్ల యాత్ర
- జులై 31 నుండి చేపట్టాలని నిర్ణయం
- అసంతృప్త నాయకుల సమస్యలను పరిష్కరించడం వంటి చర్యలు

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :** కాంగ్రెస్ పార్టీలో ఎవరి బాధ్యతలు ఎవరు నిర్వహిస్తారో? తెలియదు. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలను చూసుకోవాలని వచ్చేవారు నేరుగా పార్టీ కార్యక్రమాల్ని నిర్వహించేదుకు ప్రయత్నిస్తున్నారు. గతంలో ఇంచార్జ్ గా వ్యవహరించిన దీపాదాస్ మున్షి నేరుగా పాలనలో జోక్యం చేసుకున్నారన్న ఆరోపణలున్నాయి. ఇప్పుడు మీనాక్షి నటరాజన్ ఏకంగా పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. జులై 31

మిగతా 2వ పేజీలో..



## మోడీ కాదు.. రాహుల్ కన్వర్టెడ్

- కులగణన అంతా తప్పుల తడక
- రాబోయే ఎన్నికల్లో బిసిలకు పెద్దపీట వేస్తాం
- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్

**హైదరాబాద్- నీలగిరివార్త :** మోడీని న్వర్టెడ్ బీసీ అని సఎం రేవంత్ విమర్శలు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు– కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కులగణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయపెట్టడంలేదని,అందుకే కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక

మిగతా 2వ పేజీలో..

## విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

- తెలంగాణ సాధనలో ఆయన పాత్ర అసామాన్యం
- వర్ధంతి సందర్బంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళి
- నివాళి అర్పించిన మంత్రులు, పలువురు నేతలు




**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ ముద్దుబిడ్డ, విలువల విఖ్యాతకుడు ఎస్ జైపాల్‌రెడ్డి అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్ స్మృతి స్థలంలో ఎస్ జైపాల్ రెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన మెమోరియల్ వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిదని అలాగే అభివృద్దే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా గణనీయమైన సేవలందించారని, యువతరానికి ఆయన ఆదర్శమని అన్నారు. విద్యార్థిదశ నుండి ఒక లీడర్‌గా, కేంద్ర మంత్రిగా అందించిన మహనీయ సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అజాతశత్రువు కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్మృతి స్థల్ లో పుష్ప గుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర మంత్రి, ఎంపీ, రాజ్యసభ సభ్యులుగా ఎన్నో సేవలు అందించారని హైదరాబాద్ మెట్రో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఎంతో కృషి చేశారని అలాగే కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో వివిధ అభివృద్ధి పనులకు పదివేల కోట్ల రూపాయలు అలాగే నల్గొండ జిల్లాకు 400 కోట్ల రూపాయలు

మిగతా 2వ పేజీలో..

## గద్వాల పత్తి రైతులకు 700 కోట్ల బకాయిలు

- వెంటనే చెల్లించాలని విత్తన కంపెనీలకు ఆదేశం
- నెలలుగా బకాయిల చెల్లింపులో ఆలస్యంపై ఆగ్రహం
- మంత్రి జూపల్లితో కలసి సచివాయంలో తుమ్మల సమీక్ష



**హైదరాబాద్- నీలగిరివార్త :** జోగులంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్స్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు– రైతులకు బకాయిలన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులు, వారిపై ఆధార పడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి చెల్లించాలని బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గద్వాల జిల్లా రైతులు సుమారు 50వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి సంబంధిత కంపెనీలు చెల్లింపులు చేయలేదని స్థానిక ఎంఎల్ఎ కృష్ణామోహన్‌రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు.గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, దేశానికి తలమానికమని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మిగతా 2వ పేజీలో..

## 'సృష్టి' లీలలు ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లు

- వెలుగులోకి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాలు
- ఐవీఎఫ్‌కు 200మంది రిజిస్ట్రేషన్లు ఫోన్లలో స్విచ్ఛాఫ్ లో దంపతులు
- విజయవాడ ఆస్పత్రిలో వైద్య అధికారుల విస్తృత తనిఖీలు
- రాత్రికిరాత్రే బోర్డులను తొలగించిన యాజమాన్యం

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :** తాజా పరిణామాలతో రాత్రికి రాత్రే సృష్టి బోర్డులను యాజమాన్యం తొలగించింది. రోడ్డుపై, ఆస్పత్రి ముందు, ఆస్పత్రిపైన ఉన్న 'సృష్టి' బోర్డులను తొలగించారు. సరోగసీ ముసుగులో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ దారుణాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం




సృష్టిస్తున్న నేపథ్యం. పోలీసుల విచారణలో ఒక్కో దారుణం వెలుగులోకి వస్తుంది. సికింద్రాబాద్ లోనే కాదు. విశాఖపట్టణం విజయవాడలో'సృష్టి' అక్రమాలు కొనసాగినట్లు వెలుగు చూస్తోంది. దీంతో నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతతోపాటు పలువురు సిబ్బంది ని పోలీసులు అరెస్టు చేసిన విషయం విషయం తెలిసిందే!


**రాత్రికి రాత్రే బోర్డులు తొలగింపు..**

విజయవాడలోనూ బెంజ్ సర్కిల్ సమీపంలో యూనివర్శల్ సృష్టి ఫెర్టిలిటీ అండ్ రీసెర్చ్ సెంటర్ ఉంది. ఈ ఆస్పత్రిపై గతంలో పలుసార్లు పోలీసు కేసులు నమోదయ్యాయి. పలు సందర్భాల్లో లైసెన్సునుసైతం రద్దు చేసినట్లు తెలిసింది. ఐతే, వేరేవారి పేరుపై ఈ సెంటర్‌ను నిర్వహిస్తున్నారని ఆరోపణలున్నాయి. డాక్టర్ కరుణ పేరుపై ఈ సెంటర్ నడుస్తున్నట్లు గుర్తించారు. ఇదిలాఉంటే తాజా పరిణామాలతో రాత్రికి రాత్రే సృష్టి బోర్డులను యాజమాన్యం తొలగించింది. రోడ్డుపై,ఆస్పత్రి ముందు,

మిగతా 2వ పేజీలో..

## ఎపిలో పెట్టుబడులు పెట్టండి

- సింగపూర్‌తో మాది మూడు దశాబ్దాల అనుబంధం
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమ స్థానంలో రాష్ట్రం
- నవంబరులో విశాఖ వేదికగా పెట్టుబడుల సదస్సు
- ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో సీఎం చంద్రబాబు



**అమరావతి- నీలగిరివార్త :** ఏపీలో పెట్టబడులు పెట్టండని ఏపీ–సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్‌లు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేష్ బృందం రెండు రోజులుగా సింగపూర్ దేశంలో పర్యటిస్తున్నారు. ఈ రెండు రోజుల్లో అనేక కార్యక్రమాల్లో వీరిరువురూ పాల్గొన్నారు. సింగపూర్‌లోని పలు ప్రాజెక్టులను సందర్శించారు. సింగపూర్‌తో ఏపీకి మూడు దశాబ్దాల అనుబంధం ఉందని ఈ సందర్భంగా చంద్రబాబు చెప్పారు. సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బృందం.. ఏపీ–సింగపూర్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని ప్రసంగించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని, సింగపూర్ ప్రభుత్వంతో 3 దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ ప్రథమ స్థానంలో ఉందని చంద్రబాబు తెలిపారు. అమరావతి రూపకల్పన కోసం 2014లో సింగపూర్‌లో పర్యటించానని ఈ సందర్భంగా చంద్రబాబు ఫోరమ్‌కు గుర్తు చేశారు. విశాఖలో నిర్వహించ

మిగతా 2వ పేజీలో..

# 'సిగాచీ'తో సీఎం లాలూచీ

మొదటిపేజీ తరువాయి..

ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటుంబాలకు మృత దేహాలను అందించడంలో,పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్‌రెడ్డి? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కయ్యావు? కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

# విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

కేటాయించడం జరిగిందని అన్నారు. విశిష్ట సేవలు అందించిన వ్యక్తిగా జైపాల్ రెడ్డిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అందించాలని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం అని,తెలంగాణ రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర కీలకమన్నారు. స్టూడెంట్ లీడర్‌గా, కేంద్ర మంత్రిగా అటు దేశానికి ఇటు తెలంగాణకు ఎన్నో విలువైన సేవలు అందించారని విలువలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారని, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకోవటం ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు.

# ఎపిలో పెట్టుబడులు పెట్టండి

మొదటిపేజీ తరువాయి..

బోతున్న పెట్టుబడుల సదస్సుకు సన్నాహక సమావేశంగా సింగపూర్‌లో ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్‌షో ఏర్పాటు చేశారు. ఈ ఏడాది నవంబరులో విశాఖ వేదికగా పెట్టుబడుల సదస్సు నిర్వహించనున్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, ఆటోమొబైల్ ఇంకా అనేక రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై సీఎం ప్రజెంటేషన్ సింగపూర్ ప్రభుత్వంతో మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఎలాంటి ఉత్తమ విధానాలైనా సింగపూర్ నుంచే వస్తున్నాయని అన్నారు. మేం సులభతర వాణిజ్య విధానాలను ప్రోత్సహిస్తున్నాం. ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దృష్టి పెట్టాం. నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐ, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా సదస్సు నిర్వహించనున్నాయి. దీనికి సింగపూర్ ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

# గద్వాల పత్తి రైతులకు 700 కోట్ల బకాయిలు

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటివరకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెలరోజుల్లోగా ఉన్న బకాయిలను రైతులకు చెల్లించి వారిని ఆదుకోవాలని కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు.

# కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు సంబంధిత వర్గాలు చెప్పాయి.

# 'సృష్టి' లీలలు ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లు

మొదటిపేజీ తరువాయి..

ఆస్పత్రిపై ఉన్న సృష్టి బోర్డులను తొలగించారు. ఆస్పత్రి సెల్లార్‌లో ఉన్న రెండు కార్లు మాయం అయ్యాయి. డాక్టర్ కరుణ ఆస్పత్రికి రాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. సోమవారం ఆస్పత్రికి సిబ్బంది ఎవరూ రాలేదు. మరోవైపు ల్యాబ్ ఇంచార్జి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

**విజయవాడ ఆస్పత్రిలో విస్తృత తనిఖీలు**

విజయవాడ ఆస్పత్రిలో డీఎంహెచ్‌ఓ సుహాసిని, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆస్పత్రికి సంబంధించిన డాక్యుమెంట్లను తనిఖీ చేశారు. ఆస్పత్రికి రిసెప్షనిస్ట్ మినహా ఎవరూ రాకపోవడంతో అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యాన్ని, వైద్యులను పిలవాలని అధికారులు ఆదేశించారు. అయితే, తనిఖీల అనంతరం ఆసుపత్రి అనుమతులు సరిగా ఉన్నాయని డీఎంహెచ్‌వో తెలిపారు. తనిఖీల సమ యంలో' 'సృష్టి' పేరుతో ఎలాంటి రిజిస్ట్రేషన్ కానీ,ఎలాంటి బోర్డులు కానీ లేవని వైద్యాధికారులు తెలిపారు. యూనివర్సల్ హెల్త్ కేర్ పేరుతోనే ఇక్కడ రిజిస్ట్రేషన్ ఉంది. అయితే, డాక్టర్ నమ్రత పేరుతో ఆస్పత్రి నిర్వహణ ఉందని, ఈ విషయాలన్నింటిని ఉన్నతాధికారు లకు నివేదిక రూపంలో అందజేస్తామని వైద్య అధికారులు తెలిపారు. ఇక్కడ నడుస్తున్న యూనివర్సల్ హెల్త్ కేర్ పై ఎలాంటి ఫిర్యాదులు ఇప్పటి వరకు రాలేదని చెప్పారు.

# బనకచర్ల పనులు చేపట్టలేదు

**రాజ్యసభలో కేంద్రం వెల్లడి**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పనులు ఇంకా చేపట్టలేదని ఏపీ ప్రభుత్వం తెలిపిందని కేంద్రం పార్లమెం టుకు వెల్లడించింది.రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఏపీ ప్రభుత్వం ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర జలసంఘానికి అందించినట్లు తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసిందని చెప్పింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు, పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొంది. ఈ మేరకు రాజ్యసభలో జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# ఈగిల్ టీమ్ దాడులు

**5కోట్ల విలువైన గంజాయి స్వాధీనం**

**హైదరాబాద్- నీలగిరివార్త :**ఈగల్ టీమ్ దాడుల్లో భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయి, డ్రగ్స్ రవాణాకు పాల్పడుతున్న వారి పట్ల ఉక్కుపాదం మోపుతోంది. హైదరాబాద్‌లో ఈగల్ టీమ్ భారీగా గంజాయిని పట్టుకుంది. ఏకంగా రూ. 5 కోట్ల- విలువైన 935 కిలోల గంజాయిని సీజ్ చేసింది. బాటసింగరం ఫ్రూట్ మార్కెట్ సమీపంలో ఈగల్ టీమ్ దీనిని పట్టుకుంది. ఒడిశా నుంచి మహారాష్ట్ర కు తరలిస్తుండగా పట్టుకుంది. 35 సంచుల్లోని 455 గంజాయి ప్యాకెట్లు సీజ్ చేశారు. తెలంగాణ 2025లో అతి పెద్ద గంజాయి పట్టివేత ఇదే. గంజాయి ముఠాను గుట్టురట్టు చేసింది ఈగల్ టీమ్. ఖమ్మంరాచకొండ నార్కోటిక్ పోలీసుల జాయింట్ ఆపరేషన్. మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న ముఠా పట్టుబడింది..

# నలిగిపోతున్న సింగరేణి నల్ల నేల..

- సింగరేణిలో సికాస అనుబంధంతో దశాబ్దాలుగా పబ్బం గడుపుతున్న అడిగే వారు లేరు.
- కారుణ్య నియామకాలు పొందిన కరుణ లేకపోయి..
- కోల్ బెల్ట్ లో పోస్టింగ్స్ కోసం పోటీ పడుతున్న పోలీస్ శాఖ..





**నీలగిరి వార్త ఇన్వెస్టిగేషన్ బ్యూరో:**

నాలుగు దశాబ్దాల క్రితం కార్మికుల హక్కుల కోసం పురుడు పోసుకొని అనేక సమ్మెలకు పిలుపునిచ్చిన సింగరేణి కార్మిక సమైక్య ఏ సికాస అనంతరం రెండు దశాబ్దాల వరకు తన కార్యకలాపాలను విస్తృతంగా సాగిస్తూ అనేక హక్కులను సాధించి పారిశ్రామిక ప్రపంచంలో కార్మిక ప్రజల హృదయాలను గెలుచుకొని అందనంత ఎత్తుకు ఎదిగిన తీరు తెలిసిందే. నాడు ఫ్యూడల్ వ్యవస్థలో అధికారుల జులుం, వెట్టి చాకిరీ, కార్మికుల శ్రమకు సరైన వేతనం, కనీస వసతులు లేక కార్మికులు బ్రతకడానికి భద్రత లేని సమయంలో మద్దిరెడ్డి సమ్మిరెడ్డి అలియాస్ రమాకాంత్,అశోక్ వంటి మరెందరో పోరాటం ప్రాణత్యాగంతో కాంట్రాక్ట్ కార్మికులు పర్మినెంట్ కావడం, మహిళలకు ఉద్యోగ అవకాశాలు, బండ కింద బ్రతుకులకు బరోసా భద్రత లభించిందన్నది నల్ల నేల చరిత్ర చెబుతున్న సత్యం. రమాకాంత్ మృతి చోటుచేసుకుని మూడు దశాబ్దాలు గడుస్తున్న మొన్నటి వరకు మందమర్రి వాస్తవ్యుడు బండి ప్రకాశ్ పేరుతో కోల్ బెల్ట్ వ్యాప్తంగా పలువురిని హెచ్చరిస్తూ సికాస కరపత్రాలు వెలుగులోకి రావడం నేటి తరానికి సైతం తెలిసిందే.అందులో భాగంగానే గతంలో చెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి, రామగుండం నియోజకవర్గలకు ప్రాతినిధ్యం వహించిన శ్యాసనసభ్యులపై కరపత్రాలు వెలుగులోకి రావడం గత సంవత్సరం బెల్లంపల్లి శ్యాసనసభ్యులు అలాగే అక్కడి యువకుడి మరో ఇద్దరు జర్నలిస్టలపై కరపత్రాలు వెలువడిన తీరు అందులోని సారాంశం కొందరి వ్యక్తిగత ప్రయోజనాలు కోసం పలు విషయాలను చెప్పకనే చెబుతుంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో నిషేధిత మావోయిస్ట్ పార్టీకి అనుబంధంగా ఉన్న వ్యక్తులు, మాజీ మావోయిస్టులు, అర్బన్ మావోయిస్టులు వారందరి కోసం పని చేస్తున్న వ్యక్తులు, శక్తులు, వీధి రౌడీలు, బాధ్యత గల వృత్తిలో ఉన్న కొందురు అధికార పార్టీల సంపూర్ణ మద్దతుతో కోల్ బెల్ట్ రాజకీయాలను శాసించడం కనిపిస్తుంది. సింగరేణిలో కార్మికులుగా, ఉద్యోగులుగా, అధికారులుగా ఉన్న మరి కొందరైతే తమకు పూర్వం ఉన్న సికాస అనుబంధంతో శ్రమ అంటే తెలియకుండా కాలక్షేపం కోసం మాత్రమే విధులు నిర్వహించడం ఏళ్ళతరబడి ఒకే చోట స్థిరపడటం మంచిర్యాల జిల్లాలో కనిపిస్తుంది. ఏరియా స్థాయి నుండి పార్లమెంట్ వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పంచాయతీలు ఫైరవీలు చేస్తూ అధికారంలో నాడు తెరాస ఉన్న నేడు కాంగ్రెస్ ఉన్న అంత మనదే అంటూ పాలకుల పంచన చేరి వారి వ్యక్తిగత సహాయకులుకు హొటల్ లో సూట్ ఏర్పాట్లు చేసి వారి మెప్పు పొందుతుండటం ప్రజాప్రతినిధుల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ మాజీ మావోయిస్టుల ఇల్లీగల్ కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు కనిపిస్తుంది. మరోవైపు సింగరేణిలో కారుణ్య నియామకాలు అందిస్తు విప్లవాత్మక మార్పులుకు సంస్థ శ్రీకారం చుట్టిన కొందురు యువకులు విధులకు హాజరు కాకపోవడం జరుగుతుంది. యువకులు పని వత్తిడి, మానసిక వేదనతో ఉన్నవారు అధికంగా కనిపించడం యువకులను ఇబ్బందులకు గురి చేసే వారు అధికంగా ఉండటం యువ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడం ఒకెత్తయితే మావోయిస్ట్ అనుబంధం రాజకీయ పలుకుబడి ఉన్నవారు దశాబ్దాలుగా గనుల పై పబ్బం గడుపుతుండటం బహిరంగ కనిపిస్తుంది. రాష్ట్ర ఏర్పాటు అనంతరం జిల్లాలో అయితేనేం రామగుండం కమిషనరేట్ పరిధిలో అయితేనేం ఉన్నతస్థాయి పోలీస్ అధికారులు తరుణ్ జోస్, విక్రమ్ జిత్ దుగ్గల్, విశ్వజిత్ కాంపాటి, ఎస్. ఎమ్. విజయ్ కుమార్, రమణ రెడ్డి, ఈశ్వర్ రావు వంటి అధికారులు ప్రత్యేక చొరవతో ప్రజాప్రతినిధుల అండతో కోల్ బెల్ట్ ను శాసిస్తున్న శక్తుల బడతాం పట్టి నిషేధిత కార్యకలాపను కూకటివేళ్లతో తొలగించే పని చేసిన క్రమంలో రాత్రికి రాత్రి బదిలీలు కావడం సహజమైన తేరే అనుకోవడం తలపిస్తుంది. నిఘా శాఖకు చెందిన పోలీస్ ఉద్యోగులు రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులతో, మాజీ మావోయిస్టులు, రౌడీలతో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇతర లావాదేవీలు చేయడంతో బెల్ట్ లో లా అండ్ ఆర్డర్ పట్ల లెక్కలేకుండా వ్యవహరించడం షరా మామూలుగా మారింది. జిల్లాలో ఇద్దరు ప్రజాప్రతినిధులకు దూరం పెరిగిన నేపథ్యంలో సదురు ప్రజాప్రతినిధుల అనుచరులు ఇద్దరు నాయకులు ఓ సి.ఐ పోస్టింగ్ కోసం ఐదు లక్షల రూపాయలు తీసుకున్నట్లు జిల్లాలో చర్చకు తెరలేచింది. మావోయిస్ట్ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో డీజీపీ స్థాయి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుంటే తప్ప కోల్ బెల్ట్ లో అర్బన్ మావోయిజం అంతరించి పరిస్థితి లేదన్నది స్పష్టం.

# ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

- మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది
- ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి
- పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం
- మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం
- లోక్‌సభలో చర్చలో రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకం గా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు-బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు-బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు.మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు-, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన



భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయి ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయి లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయి చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయి తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# పాక్‌తో కాల్పుల విరమణలో మూడో వ్యక్తి లేడు

మొదటిపేజీ తరువాయి..

సభకు వివరించారు. భారత్-పాక్ మధ్య డైరెక్ట్ కమ్యూనికేషన్ అనంతరమే కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చినట్టు చెప్పారు. ఇందులో మూడో పార్టీ ప్రమేయం లేదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ కాల్పులపై భారత్ విరుచుకుపడటంతో కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నాంటూ పాక్ నుంచి భారత ప్రభుత్వానికి ఫోన్‌కాల్స్ వచ్చాయని, అయితే ప్రొటోకాల్ ప్రకారం ఇలాంటి సమాచారం అధికారికంగా పాకిస్థాన్ డీజీ ఎంఓ నుంచి రావాలని ఇండియా పట్టుపట్టిందని జైశంకర్ సభకు తెలిపారు.లష్కరే తొయిబా ప్రాక్సీ అయిన ది రెసిస్టెంట్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించడం వెనుక భారత దౌత్యానికి క్రెడిట్ దక్కుతుందని జైశంకర్ అన్నారు. ఉగ్రవా దానికి చిరకాలంగా పాకిస్థాన్ మద్దతిస్తున్న విష యాన్ని ఇం డియా బలంగా ప్రపంచ దేశాల ముందుకు తీసుకు వెళ్లిం దన్నారు. ప్రపంచానికి పాకిస్థాన్ నిజస్వరూపం వెల్లడించడంలో సక్సెస్ అయ్యామని చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సహించేది లేదనే విధానాన్ని ఇండియా అనుసరిస్తోందన్నారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై పోరు కేవలం ఆపరేషన్ సిందూర్‌కు పరిమితం కాదని, దేశప్రజలు, వారి ప్రయో జనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసు కుంటామని చెప్పారు. జాతీయ భద్రతపై భారత్ దృఢ వైఖరి కొనసాగిస్తుందని, పాకిస్థాన్ జాతీయులకు వీసా ఆంక్షలు కొనసాగుతాయని వివరించారు.

# రాహుల్ కన్వర్టెడ్

మొదటిపేజీ తరువాయి..

సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్‌మెంట్లు బయటపెడతామని ఆయన వ్యాఖ్యానించారు. బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ చేసేదంతా యాక్టింగే అని, వచ్చేనెల 2వ తేదీన ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. బీసీల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ బీజేపీ మాత్రమే అని, కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసమే ఆలోచిస్తుంది అని ఆయన వ్యాఖ్యానించారు.

# మీనాక్షి నటరాజన్ పాదయాత్ర!

మొదటిపేజీ తరువాయి..

నుండి తెలంగాణలో పాదయాత్ర చేపట్టాలని నిర్మయించారు. వారం రోజుల పాటు ముందుగా ఖరారు చేసిన నియోజకవరాల్లో 8 నుండి 10 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయ కత్వం కార్యకర్తల్ని యాక్టివ్ చేయడం, ప్రజల సమస్యల్ని నేరుగా వినడం,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ, వెనుకబడిన తరగతుల జాతి గణన వంటి పథకాలను ప్రచారం చేయడం కోసం ఈ పాదయాత్ర చేస్తు న్నట్లుగా కాంగ్రెస్ పార్టీవర్గాలు చెబుతున్నాయి. పాదయాత్ర లోనే పార్టీలోని సీనియర్ మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య సమ న్వయం మెరుగుపరచడం, అసంతృప్త నాయకుల సమస్యల ను పరిష్కరించడం వంటివి చేయాలనుకుంటున్నారు. ఈ పాదయాత్రలో మీనాక్షినటరాజన్ వెంట టీపీసీసీ చీఫ్ ఉంటారు.నేరుగా ఇలా పాదయాత్ర ప్రారంభించాలని నిర్ణయించడంతో కాంగ్రెస్ వర్గాలు ఎంత మేర యాక్టివ్ అవుతాయన్నది చర్చనీయాంశంగా మారింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరివార్త
సంపాదకీయం

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం

వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్టంభన కొనసాగు తూనే ఉంది. సమస్యలపై చర్చించా లన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గోడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమ వారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్నానికి సభ వాయిదా పడింది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధిం చేదేమీ లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదల య్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్దమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగు తున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార, విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజ లంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగిరుగా భావించి.. సమావేశాలను నడుపు కుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్ల మెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్ధతి సాగు తోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచన చేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబో తున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెం డాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్య పైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వా లని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతి పక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్ట దాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమా వేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయిం చేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమా వేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్ల మెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవా యితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్ల మెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమా వేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమా వేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్ల మెంటరీ ప్రజా స్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగు తుంది. పార్ల మెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగ లేదు. వాయిదా తీర్మా నాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తు న్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్ల మెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవ సరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్ర మత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధి కారం అన్న అహం కార ధోరణి పనికి రాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళా ఖాతంలో విసరేస్తారని గుర్తిం చాలి. చట్టసభల్లో ప్రజా సమ స్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనో గతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సంద ర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇను మడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చించడం అలవాటు చేసు కోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజలు ఓ కంట కనిపెడు తుంటారని గుర్తించాలి. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేందుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం.

# ప్రపంచాన్ని వణికిస్తున్నహెపటైటిస్

## నేడు ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా

**న్యూఢిల్లీ,జూలై28(నీలగిరి వార్త):**

పంచ కాలేయ వ్యాధి (హెపటైటిస్) దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి ఈ రోజున సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. దీంతో ప్రతియేటా జూలై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవాన్ని జరుపు కొంటు న్నాము. హెపటైటిస్ బీ వైరస్ను కనుగొన్న నోబెల్ గ్రహీత బరూచ్ శామ్యూల్ బ్లంబర్గ్ కు గుర్తుగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కాలంలో ఉన్న పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, ఉద్యోగంలో ఒత్తిళ్లు, మానసిక ఒత్తిళ్లు, నిద్రలేనితనం తదితర కారణాలతో మనిషి ఎన్నో వ్యాధుల బారిన పడుతున్నాడు. ఇందులో హెపటైటీస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని కాలేయం (లివర్)పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఏ,బి,సి,డి,ఇలు వెలుగు చూసిన ఈ వ్యాధిలో హెపటైటీస్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత సిర్రోలిక్ దశకు చేరుకుని ఏకంగా కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది. ఈ దశలోకాలేయం మార్పిడి చేయాల్సి వస్తుంది. అందుకు వ్యాధి బారినపడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..కాలేయ వ్యాధి ఎక్కువగా ఎవరికి వస్తుంది. ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించే వారికి వస్తున్నట్లు తెలుస్తోంది. శరీరంలో చేరే మద్యాన్ని విసర్జించే క్రమంలో కాలేయం ఎక్కువగా శ్రమకు గురవుతుంది. కాలేయం సామర్థ్యానికి మించి మద్యం సేవించి నట్లయితే కాలేయ మెల్లమెల్లగా దెబ్బ తింటుంది. ఫలితంగా ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్, ఆల్కహాలిక్ హెపటైటీస్ ఆల్కహాలిక్ సిర్రోసిస్ వ్యాధులు దరిచేరుతాయి. ఆల్కహాలిక్ ఫ్యాటి లివర్ డిసీజ్‌లో కాలేయం కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. అలాగే కాలేయం పనితీరు సక్రమంగా ఉన్నా.. ఎంజైమ్ విడుదలలో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి. ఈ పరిస్థితిని మద్యం మానేసి సరిదిద్దుకోవాలి. అతిగా మద్యం సేవించే వారి కాలేయం వాపునకు గురై గట్టిగా తయారవుతుంది. దీనినే ఆల్కహాలిక్ హెపటైటీస్ అంటారు. ఈ వ్యాధితో కాలేయం పనితీరు క్రమంగా అదుపు తప్పుతుంది. వ్యాధి తీవ్రత పెరిగితే కాలేయం విఫలమవుతుంది. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, వైరస్‌ల వల్ల కాలేయం కేన్సర్‌కు దారి తీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది..లివర్ క్యాన్సర్ ముప్పు హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ లివర్ క్యాన్సర్‌కు కూడా దారి తీసే అవకాశం ఉంది. సాధారణ కాలేయ క్యాన్సర్‌ను హెపటో సెల్యూలార్ క్యాన్సర్ అని అంటారు. దీర్ఘకాలికంగా ఆల్కహాల్ తీసుకునే వారికి ఈ వ్యాధి ఏర్పడుతుంది. దీన్ని కడుపు పైభాగంలో నొప్పితో పాటు బరువు తగ్గడం వంటి లక్షణాలతో గుర్తించవచ్చు. పసిరికలు, నీళ్ల విరేచనాలు వంటి లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి. ప్రాథమికంగా రక్తపరీక్ష (ఏఎఫ్‌బీ), అల్ట్రా సౌండ్ పరీక్షలతో గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి సీటీ స్కాన్, ఎండోస్కోపీ, బయాప్సీ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.'వన్ లైఫ్, వన్ లివర్'. ఈ సంవత్సరం 2023, ప్రపంచ హెపటైటిస్ డే థీమ్ ' వన్ లైఫ్, వన్ లివర్ '. వైరల్ హెపటైటిస్ నివారణ, రోగనిర్దారణ మరియు చికిత్సను మెరుగుపరచడానికి అవసరమైన కొలతలను వేగవంతం చేయడానికి, తద్వారా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి మరియు ప్రపంచ వ్యాప్తంగా 2030 హెపటైటిస్ నిర్మూలన లక్ష్యాలను సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తున్నారు.

# సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

## కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు

## కుటుంబాలతో కలసి కలెక్టరేట్‌కు హరీశ్‌రావు నిరసన

**సంగారెడ్డి,జూలై28(నీలగిరి వార్త):**

సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించు కోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటు-ంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటు-ంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుళ్ల సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వ హించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటు-ంబాలకు మృత దేహాలను అందించడంలో, పరిహారం అందిం చడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటు-న్నారు. ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టు-కుంటు-న్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్‌ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడు తున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార్ఖండ్, యూపీ నుంచి వచ్చి ఉండా లంటే 20 నుంచి 30 వేలు ఖర్చవు తుందని బాధితుల కుటు-ంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటు-ంబీకులు అంటు-న్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడిం చలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించ కుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలన్నారు. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే



యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..? కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాల య్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటు-ంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు. అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదన్నారు. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబ సభ్యులకు ఇవ్వాలన్నారు. ప్రమా దాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న వారికైనా మంచి వైద్యం అందించాలన్నారు. ఎస్‌ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్‌ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటి-కై-నా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్‌ఎస్ తరపున పోరాటం తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# బీహార్ ఓటర్ల జాబితా సవరణ

## పార్లమెంట్ ఆవరణలో విపక్షాల నిరసనలు

**న్యూఢిల్లీ,జూలై28(నీలగిరి వార్త):**

బీహార్ ఓటర్ల జాబితా సవరణ పై వరుసగా సోమవారం కూడా నిరసనలు కొనసాగాయి. అసాధారణ రీతిలో పార్లమెంట్ భవన ఆవరణలో పలు ప్రతిపక్ష పార్టీలు సవరణకు వ్యతిరేకంగా నిరసనలకు దిగాయి. ఈ ప్రదర్శనలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్, ఎస్పి నాయకులు అఖిలేష్ యాదవ్ కూడా పాల్గొన్నారు. సర్ కటౌట్లను చింపివేశారు. సర్‌పేరిట వెలిసిన చెత్త బుట్టల్లో ముక్కలు పడేశారు. బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ మిషతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏకంగా ఎన్నికల పక్రియలో జోక్యం చేసుకుందని, ఎన్నికల సంఘం పావు అయిందని ప్రతిపక్ష నేతలు విమర్శించారు. సోనియా , రాహుల్, ప్రియాంక, ఖర్గే ,టిఎంసి ఎంపిలు డెరెక్ ఓ బ్రెయిన్ , డిఎంకె ఎంపి కనిమొళి ఇతరులు ఈ పక్రియ ఉపసంహరణకు డిమాండ్ చేస్తూ నినాదాలకు దిగారు. వారికి ప్రతిపక్ష ఎంపీలంతా వంత పలికారు. దీనితో సభా ప్రాంగణం దద్దరిల్లింది. సర్‌తో ప్రజాస్వామ్య హననం అంటూ భారీ స్థాయిలో కటౌట్లను పట్టు-కుని ప్రతిపక్షాలు పార్లమెంట్ ఆవరణలో ప్రదర్శనకు దిగాయి. దీనితో భద్రతా సిబ్బంది అప్రమత్తం కావల్సి వచ్చింది. స్టాప్ సర్ అంటూ ప్రతిపక్షాలు పార్లమెంట్ ఆవరణలో నిరసనకు దిగడం ఇది ఐదోరోజు అయింది. పార్లమెంట్ మకరద్వారం వద్ద ప్రతిపక్ష ఎంపీలు గుమికూడారు. కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, ఆర్జేడీ, వామపక్షాల ఎంపిలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. దీనితో ఇండియా కూటమి సంఘటిత వైఖరి స్పష్టం అయింది. ఈ నిరసనలలో ఆప్ ఎంపిలు కన్పించలేదు. అణగారిన వర్గాల ఓటు- హక్కును హరించివేసేందుకు కేంద్రం కుట్ర పన్నిందని, దీనిని అడ్డుకుని తీరుతామని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. పార్లమెంట్ ఉభయసభల్లోనే కాకుండా వెలుపల కూడా ప్రతిపక్షాలు తమ నిరసనలను ఉధృతం చేయడంతో సర్ వ్యవహారం ఇక ఎటు- నుంచి ఎటు- దారితీస్తుందనేది వెల్లడికాని పరిస్థితి ఏర్పడింది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై ఆర్‌ఎస్‌ఎస్ బిజెపిల ఉమ్మడి మనువాద భావాల దాడికి అనుమతించేది లేదని విపక్షాలు స్పష్టం చేశాయి. సర్ ఓట్ల చోరీకి రూపొందించిన ప్రమాదకర దొడ్డిదారి. ప్రజాస్వామిక రాజ్యాంగ విలువలపై ప్రత్యక్ష దాడి అని రాహుల్ గాంధీ ఎంపిల ప్రదర్శన దశలో తెలిపారు. ప్రతిపక్షం అంతా సంఘటితంగా వ్యవహరించాలి. ఈ కుట్రను అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ పక్రియను నిలిపివేసే వరకూ ప్రతిపక్షాల నిరసనలు ఆగబోవని ఆయనఫేస్‌బుక్ ద్వారా ప్రకటించారు.



# రైతులకు వీలుగా సాగునీరు విడుదల ఏఈ నారాయణ దొర

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



మండలంలోని కోనాం జలసాయం నుండి సాగుకు 110 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఏ ఈ ఈ నారాయణ దొర తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జలసాయ ఆయకట్టుకు సంబంధించిన రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారని వీరికి అనుకూలంగా నీటిని విడుదల చేస్తున్నామన్నారు. హై లెవెల్ కెనాల్ ద్వారా 30 క్యూసెక్కులు, హెచ్ ఎల్ సి గేటు ద్వారా 20 క్యూసెక్కులు హై లెవెల్ నది లీకేజీ స్లూయిస్ గేట్ ద్వారా 50 క్యూసెక్కులు ఛానల్ గేట్ ద్వారా 10 క్యూసెక్కులను విడుదల చేస్తున్నామన్నారు.

## ముళ్ళ పొదలకే పరిమితమైన వెల్నెస్ సెంటర్

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



మండలంలోని కోనాం లో వెల్నెస్ సెంటర్ ముళ్ళపోదలకే పరిమితమైంది. గత ప్రభుత్వం సచివాలయం, వెల్నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రాలను పంచాయతీ కేంద్రాల్లో నిర్మించింది. కోనాం లో వెల్నెస్ సెంటర్ కు పునాదులు నిర్మించిన అనంతరం ప్రభుత్వం మారిపోవడంతో నిర్మాణం నిలిచిపోయింది. ప్రస్తుత ప్రభుత్వం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

తెదేపా పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

**అల్లూరి జిల్లా పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**



కూటమి ప్రభుత్వంతోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి అన్నారు.అల్లూరి జిల్లా పాడేరు మండలం సుంద్రుపుట్టు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేసిన మేలుని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే గిరిజన ప్రాంతంలో అభివృద్ధి జరిగిందని ఇప్పుడు కూడా కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం- అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ప్రతి ఇంట్లోనూ ఏయే సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారనే విషయాన్ని వివరించి వారికి సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు ఆమెకు పలు సమస్యలను విన్నవించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రభుత్వం వెనకడుగు వెయ్యబోదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను ప్రభుత్వం అమలు చేస్తూ ఉంటే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అడుగు రోడ్డు కూడా వేయని నాయకులు ఈరోజు రహదారుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో డోలి మోతల నివారణ కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి ఒకేసారి 200 పనులను చేపడితే అది చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం ఆపకపోతే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనుడు పేరుతో గిరిజనేతరుడు బహులా అంతస్తు నిర్మాణం...

### రెవెన్యూ, పంచాయితీ అధికారులకు బురిడీ కొట్టిస్తున్న గిరిజనేతరుడు

**పాడేరు నిలగిరి వార్త ప్రతినిధి**

పాడేరు జిల్లా కేంద్రంలో రోజు రోజుకు గిరిజనుల (బినామీ) పేర్లతో గిరిజనేతరులు బహుళ అంతస్తులు నిర్మాణాలు యదేచ్ఛగాకొనసాగు తున్నాయి. దర్జాగా గిరిజన ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి కొంతమంది గిరిజన రాజకీయ నాయకులు,గిరిజన ఉద్యోగస్తులు, చోట మోట పలుకుబడి కలిగిన గిరిజనులు వత్తాసు పలుకుతుండడం కొసమెరుపు.అటువంటి గిరిజన ద్రోహులను వారి బుట్టలో వేసుకొని పేర్లతో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది. ఇదంతా పక్క బినామీ అని రెవెన్యూ, పంచాయతీ అధికారులకు తెలిసిన పట్టించుకున్న పాపం లేదు.ఏదో నామా మాత్రాన అడిగితే బినామీ దారుడు నేనే కట్టించుకుంటున్నాని .ఇది నా పేరు నే ఉంది అంటూ ముందుకు రావడం మాకెందుకో గోలా మాకు పైసల్ సమర్పయామి అంటూ గాలికి వదిలేస్తున్నారు. బినామీ దారుడు యొక్క గత ఆర్థిక స్థితి గతులు అడిగే ప్రయత్నం లేదు. అటువంటి గిరిజనులను (బినామీ) గుర్తించి ప్రభుత్వ పరంగా వారికి వస్తున్న రాయితీలను రద్దు చేస్తే దారికి వస్తారు.వణుకు పుట్టుతాయ్, అదేమి కాదని గిరిజనుల హక్కులు చట్టాలను కాపాడాల్సిన అధికారులు బురిడీ కొట్టించే గిరిజనేతరుల వెనకేసుకొని రావడం వెనక అంతర్యం ఏమిటో అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోతుంది. సరిగ్గా ఇలాంటి సంఘటన పాడేరు మండలం కొత్త పాడేరు గ్రామానికి వెళ్ళే దారి సాయిబాబా గుడి ఎదురుగా ఓ గిరిజనేతరుడు గిరిజనుడి పేరు మీద దర్జాగా నిర్మాణం చేపడుతున్నారు. దీన్ని పలు వార్త పత్రికలకు బినామీ పేర్లు తో నిర్మాణాలు అంటూ ప్రచురించింది ఎట్టకేలకు నిలుపుదల చేయడానికి వెళ్ళిన పంచాయతీ అధికారులను ఇది గిరిజనుడు పేరు మీదే నిర్మాణం కొనసాగుతుందనీ,ఈ స్థలం పట్ట కలిగిన స్థలమని, అధికారులకు వెనక్కి పంపిన సంఘటన వెలుగు చూసింది . బినామీ వ్యవస్థ ను అరికట్టాలని పలు ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులే 1/ 70 భూ బదలింపు చట్టంన్ని తుంగలో తొక్కుతున్నారనీ, ఇందుకు నిదర్శనమం కొత్త పాడేరు గ్రామానికి చెందిన సంఘటనే అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు బినామీ పేర్లతో గిరిజనేతరులు నిర్మాణాలు చేపట్టిన వాటన్నిటిని గుర్తించి గిరిజనేతరులకు ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేసి బినామీలుగా ఉన్న గిరిజనులను ప్రభుత్వ పరంగా ఉన్న రాయితీలన్నీ తొలగించాలని గిరిజన మేధావులు గిరిజన సంఘాలు గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. రెవిన్యూ అధికారులు చర్యలు చేపడతారో లేదో వేచి చూద్దాం.



# అసంపూర్తిగా,నిలిచి పోయిన రోడ్లను వెంటనే పూర్తి చేయాలి

**దేవరాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

మండలం లోని వాలాబు వీరబద్రపేట గ్రామాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్లను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేస్తు సోమవారం దేవరాపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో జరుగుతున్న పిజిఆర్ లో వినతిపత్రం సమర్పించారు. అనంతరం అయిన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ కాంపోనెంట్ నిదులతో పల్లిపండగ నిదులతో చేపట్టి అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్లను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లుకు ప్రభుత్వం చెల్లించ వలసిన భకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు వాలాబు పంచాయతీలో పూలగరువు రామాన్నపాలెం బుచ్చంపాలెం బోడ్డగుమ్మి కోనాం కోడాపల్లి బొర్రచింత తుమ్మలపాలెం గ్రామాలకు సుమారుగా 12 కోట్లు రూపాయలతో రోడ్లు మంజూరు చేసి పనులు చేసారని తెలిపారు దింతో పాటు చింతలపూడి పంచాయతీ చివారు వీరబద్రిపేట గ్రామానికి 84 లక్షలతో బిటి రోడ్డు మంజూరు చేసి ఎర్త్ వర్క్ పనులు చేసారని అన్నారు కాంట్రాక్టర్లుకు సకాలంలో బిల్లులు చెల్లించక పోవడంతో అసంపూర్తిగా రోడ్లు నిలిచి పోయాయని తెలిపారు,నేరెళ్ళపూడి బోడిగరువు మదన గరువు గ్రామాలకు 1,90 కోట్లు తో ఎన్నికల ముందు ట్రైబుల్ డవలఫ్ మెంట్ నిదులతో రోడ్డు పనులు చేసి ఎర్త్ వర్క్ చేసి వదలి పెట్టారని తెలిపారు ఈరోడ్లు అన్ని అసంపూర్తిగా నిలిచి పోవడం వలన ప్రస్తుతం వర్షాకాలం,కావడంతో గిరిజనులు ముసలి వారు చిన్న పిల్లలు గర్భిని స్త్రిలు వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు 104,108 వాహనాలు వంటివి గ్రామాలకు వెళ్ళక పోవడం నిత్యావసర వస్తువులు అందకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు కావున అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్లను వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లుకు పెండింగ్ లో ఉన్న భకాయిలు వెంటనే చెల్లించాలని వినతి పత్రం లో వెంకన్న అదికారులను కోరారు.



## ప్రభుత్వ ఆసుపత్రి శానిటేషన్ కార్మికులకు 4రూ.16 వేల వేతనం చెల్లించాలి-సి.ఐ.టి.యూ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ.138 ప్రకారం పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ., కటింగ్ లు పోను రూ. 16,000 జీతం ఇవ్వాలని, బకాయి వేతనాలు చెల్లించాలని సి.ఐ.టి.యు చోడవరం మండల కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు సోమవారం సి.ఐ.టి.యు మహిళా నాయకురాలు గూనూరు వరలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం రోగాల నడుమ ఆసుపత్రిని శుభ్రం చేస్తూ, తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, రూ9,000 నుండి 10,000లు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఇప్పటికే రెండు నెలలు జీతాలులు బకాయిలు ఉన్నాయని, కాంట్రాక్టర్ పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ సక్రమంగా చెల్లించడం లేదన్నారు. కార్మికులు పోరాట ఫలితంగా ప్రభుత్వం 138 జి.వో. ఇచ్చిందని, ఈ జీ.వో. ప్రకారం రూ.16,000లు జీతం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ జి.వో. లు అమలు కావడం లేదని, తక్షణమే ప్రభుత్వ జి.వో. అమలు చేసి, ఆసుపత్రి శానిటేషన్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలో బెస్ట్ పేపర్ అవార్డు పొందిన డాక్టర్ కిరణ్ కుమార్

**శ్రీకాకుళం నీలగిరి వార్త ప్రతినిధి**




శ్రీకాకుళం జిల్లా ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థలో అందరికీ ఆప్తులు,అందరి శ్రేయోభిలాషులు ,రిటైర్డ్ ప్రిన్సిపల్ పేడాడ రాంబాబు కుమారుడు డాక్టర్ కిరణ్ కుమార్ కి ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలో థర్డ్ గ్లోబల్ కాన్ఫరెన్స్ ఆన్" కాస్ట్ బిజినెస్ అండ్ సొసైటీ "లో బెస్ట్ పేపర్ అవార్డు ఈ విషయాన్ని సోమవారం సోమవారం అతను తండ్రి రాంబాబు మాస్టారు తెలిపారు. డాక్టర్ పేడ కిరణ్ కోటబొమ్మాలి మండలంలో ఒక కు గ్రామమైన గంగరాంలో జన్మించి,, విద్యారంగంలో అంచలంచెలుగా ఎదిగి కెనడాలోని 'మనటోబా' విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు."విద్వాన్ సర్వత్రా పూజ్యతే "అన్న ఆర్య కి నిలువెత్తు నిదర్శనంగా డాక్టర్ కిరణ్ ఐ బి ఎస్ హైదరాబాద్ తో పాటు అనేక అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో విజిటింగ్ ప్రొఫెసర్ గా తన సేవలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాస్టారు తొలి సేవలు అందించిన మాడుగుల గ్రామస్తులు, కళాశాల పాత విద్యార్థులు డాక్టర్ కిరణ్ కుమార్ని అభినందిస్తూ..ఒక మారుమూల గ్రామంలో పుట్టి, అంతర్జాతీయ అవనికలపై వేదికలను పంచుకొని జిల్లా, రాష్ట్ర కీర్తిని దేశ విదేశాలలో వ్యాపింప చేస్తుండడంతో సిక్కోలు ప్రజలందరికీ గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. మీ పెదవుల నుండి వెలువడిన పలుకులు యువ వ్యాపారవేత్తలకు పూల బాటలు, మీ నిరాడంబర జీవితం ,సరళి, మీ నిరంతర విద్యా బోధన తీరు నేటితరానికి మార్గదర్శకమని ప్రశంసించారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పథకాలు సాధించిన నాగజ్యోతి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**




జాతీయం-అంతర్జాతీయం స్థాయిలో ఎన్నో బంగారు పత కాలు గెలుచుకున్న పవర్ లిఫ్టర్, క్రీడాజ్యోతి పి.వి.ఎం. నాగజ్యోతి మరోసారి మెరిసారు. రోలు గుంట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యా యులకు పనిచేస్తూ విద్యార్థులకు బోధనతో పాటు క్రీడారంగానికి కూడా సమానంగా అంకితమైన ఉపాధ్యా యురాలు పి.వి.ఎం. నాగజ్యోతి గా జూలై 26,27వ తేదీల లో గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం, రేవేంద్రపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమరావతి పవర్‌లిఫ్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మూడు బంగారు పతకాలు సాధించి తన ప్రతిభను మరోసారి నిరూపించుకున్నారు. ఈ పోటీల్లో వివిధ జిల్లాల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలు సబ్-జూనియర్, జూనియర్, మాస్టర్స్ విభాగాల్లో నిర్వహించారు. నాగజ్యోతి 74 కిలోల మాస్టర్స్ విభాగంలో స్క్వాట్, బెంచ్ ప్రెస్, డెడ్‌లిఫ్ట్ విభాగాలలో అద్భుత ప్రదర్శన కనబరిచి మూడు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు.ఇప్పటివరకు ఆమె అనేక జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఎన్నో బంగారు పతకాలను సాధించి రాష్ట్రానికి, దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చారు. ప్రతి విజయానికి వెనుక ఉన్న ఆమె కృషి, పట్టుదల, అంకితభావం స్పష్టంగా కనిపిస్తోంది.ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రేరణ కలిగించాలంటే ఉపాధ్యాయులుగా మనమే ముందు లక్ష్యాన్ని నిర్దేశించుకొని కృషి చేయాలన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం అనే మాటకు ఇప్పుడు మరింత ప్రాధాన్యత లభిస్తోందనీ, ప్రతి ఒక్కరికీ శారీరక దారుఢ్యం కోసం క్రీడలు అవసరమని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను. అందుకే ఈ రంగంలో నా ప్రయాణం కొనసాగుతోంది" అని అన్నారు.ఆమె విజయంతో ఉపాధ్యాయ వృత్తికి గౌరవం చేకూరింది. యువతలో స్ఫూర్తిని నింపిన ఆమెకు పాఠశాల, గ్రామస్థులు, క్రీడాభిమానులు నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా కాసరనేని జస్వంత్, ఏఎంసి డైరెక్టర్, దుగ్గిరాల కె. మధుబాబు, ఎంపీటీసీలు లు విచ్చేసి బహుమతి ప్రదానం చేశారు.

## రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణదారులకు రెవెన్యూ శాఖ అధికారులు నోటీసులు జారీ

### రెండు రోజుల్లో మీరు తొలగించకపోతే మేమే తొలగిస్తాం

**పాడేరు నిలగిరి వార్త ప్రతినిధి**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో ఆర్ఎంబి రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన దుకాణ దారులకు సోమవారం రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు.రెండు రోజుల్లో మీరు నిర్మించుకున్న నిర్మాణాలు తొలగించాలని లేనిపక్షంలో నిర్మాణాలు మేమే తొలగిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. పాడేరు అల్లూరి జిల్లా కేంద్రం కావడంతో రోజురోజుకు పాడేరు పట్టణమంతా ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులు గురి అవుతున్న సంగతి అందరికీ విధితమే. అలాగే ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైన దానిపై అధికారులు దృష్టి సారించి ప్రభుత్వ భూములు స్వాదిన పరచుకోవాలని కోర్టు ఆదేశాలు ఇచ్చి ఉన్నప్పటికీ తూతూ మంత్రంగా ఆక్రమానాలు తొలగించి వదిలివేసిన పరిస్థితి ఉంది. మళ్లీ ఇప్పుడు నోటీసులు జారీచేసి వదిలి వేస్తారో తొలగిస్తారో వేచి చూడాల్సిందే మరి.

## స్వయం భూ కార్యసిద్ధి గణపతి ఆలయంలో సామూహిక లక్ష్మి గణపతి హెూమం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ కార్యసిద్ధి గణపతి దేవస్థానంలో శ్రావణ శుద్ధ చవితి, దూర్వా గణపతి వ్రతం పర్వదినం పురస్కరించుకుని సోమవారం భక్తులు, మహిళలు, పుర ప్రముఖుల చే సామూహికంగా లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులచే మహా గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో దూర్వా లతో ప్రత్యేక పూజలు, అనంతరం సామూహిక లక్ష్మి గణపతి హెూమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి చలపతిరావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్వయంభు శివాలయం చైర్మన్ గూనూరు సురేష్, శివలయం ప్రధాన అర్చకులు కొడమంచలి వెంకట్రావు, కొడమంచలి షణ్ముఖ శాస్త్రి (శ్రీనివాస్), సంగీస విఘ్నేష్, మహేష్, పట్టణ ప్రముఖ వేద పండితులు ధవళ ప్రసాద్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పసుమర్తి సాంభశివరావు, కమిటీ సభ్యులు, భక్తులుపాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి యోగ పోటీలకు చోడవరం విద్యార్థులు ఎంపిక

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

జూలై 27న పరవాడ మండలం వెన్నెల పాలెం లో జరిగిన అనకాపల్లి జిల్లా స్థాయి యోగాసన పోటీల్లో చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ వద్ద యోగ విద్యను అభ్యసిస్తున్న 10 నుండి 14 సంవత్సరాలు బాలురు విభాగంలో ఒమ్మి శ్యాంప్రసాద్ యాదవ్ గోల్డ్ మేడల్ 14 నుంచి 18 సంవత్సరాల బాలురు విభాగంలో పొట్నూరు పవన్ కుమార్ గోల్డ్ మెడల్ బ్యాక్ బెండింగ్ విభాగంలో గొంతిన లయ వర్ధన్ గోల్డ్ మెడల్ 14 నుండి 18 సంవత్సరాల బాలికల విభాగంలో పందిరి వెన్నెల శ్రీ గోల్డ్ మెడల్ 18 నుండి 28 సంవత్సరాల బాలికల విభాగంలో మళ్లా శ్రీహిత గోల్డ్ మెడల్ 35 నుండి 45 సంవత్సరాల వయసు విభాగంలో యోగ గురువు పుల్లేటి సతీష్ గోల్డ్ మెడల్ సాధించి కాకినాడ ఆగస్టులో నెలలో జరగబోయే రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు ఎంపికైనట్లు యోగ కేంద్రం చైర్మన్ పసుమర్తి అశోక్ తెలిపారు విజయం సాధించిన విద్యార్థులను ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జేరిపోతుల రమణాజీ. అడ్వకేట్ శ్రీనివాసరావు. రెడ్డి అప్పారావు .బోగవిల్లి రవితేజ. యోగ టీచర్స్ బోగవిల్లి గణేష్. కొట్టాపు హరి కిరణ్. భరిణకాల మోహన్ కుమార్. విద్యార్థి తల్లిదండ్రులు మళ్లా కళ్యాణకుమార్. ఒమ్మి కుమారి. యోగ కేంద్రం సభ్యులు చోడవరం ప్రముఖులు ప్రజలు అభినందించారు



# రానున్న ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

**తాండూరు, జూలై 28 :**

రానున్న ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ జెండా ఎగరేయాలని తాండూరు ఎమ్మెల్యే మనో హర్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు పట్టణం లోని ఏంపిటి హాల్ లో ప్రభుత్వ పథకాలకు, మనోహరన్న పాలనకు ఆకర్షితులై మున్సిపల్ 23వ వార్డు బీఎస్పీ పార్టీ నుండి దాదాపు 100 మంది తన అనుచరులతో దొరిశెట్టి సత్యమూర్తి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ జెండా ఎగరేయా లన్నారు. పాత కొత్త అని వ్యత్యాసం లేకుండా నాయకులందరూ కలిసి కట్టుగా రాబోవు అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు- నాయకులకు సూచిం చారు. పార్టీలో చేరిన దొరిశెట్టి సత్యమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం పార్టీలో చేరిన దొరిశెట్టి సత్యమూర్తిని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యేను సత్యమూర్తి గజమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, మురళి గౌడ్, డాక్టర్ సంపత్ కుమార్, అబ్దుల్ రాహుఫ్, పట్లోళ్ల నర్సిములు, అభిబ్ లాల, వడ్డే శ్రీనివాస్ ,కొర్వర్ నగేష్, పి బస్వరాజ్, వేణుగోపాల్, ప్రభాకర్ గౌడ్ , నీరజబాల్ రెడ్డి , బీమలింగం, భరత్ రెడ్డి, బోయ సుదర్శన్, మహిళా నాయ కురాలు మాధవి, తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలతో పాటు 23వ వార్డు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# స్వప్రయోజనాలకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

## సిట్ ముందుకు హాజరైన ప్రవీణ్ కుమార్

## బిఆర్ఎస్‌పై ఆరోపణల్లో యూటర్న్

**హైదరాబాద్,జూలై28(నీలగిరి వార్త):**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మాజీ ఐపిఎస్, బిఆర్ఎస్ నేత యూటర్న్ తీసుకున్నారు. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్‌పై ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌ను బీఆర్ఎస్ రాజకీయంగా వాడుకోలేదని ఇప్పుడు మాట మార్చారు. బీఆర్ఎస్‌కి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. అప్పటి ఫిర్యాదుపై వాంగ్మూలం ఇవ్వమంటే , సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు- సిట్‌కి ఫిర్యాదు చేశారు. డార్క్ వెబ్‌సైట్‌లో టూల్స్ ఉపయోగించి ప్రైవేటు- వ్యక్తులతో ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు- ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్‌ను పావుగా వాడుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రవీణ్ కుమార్ విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో (చారణకు మాజీ పోలీస్ ఉన్నతాధికారి, బీఆర్ఎస్ కీలక నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం హాజరయ్యారు. విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వాలని ప్రవీణ్ కుమార్‌కి సిట్ అధికారులు రెండు సార్లు నోటీ-సులు ఇచ్చిన విషయం తెలిసిందే. తన ఫోన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తోందని, ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతోందని గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ప్రవీణ్ కుమార్ ఈసీ, డీజీపీకి ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు ఆధారంగానే సిట్ అధికారులు విచారణకు పిలిపించారు. ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాప్ అయినట్లు- సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా లేదా అనుకూలంగా ప్రవీణ్ కుమార్ వాంగ్మూలం ఇచ్చాడా అనేది చర్చనీయాంశంగా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ యూటర్న్ తీసుకున్నారు. గతంలో బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని, కేసీఆర్ తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్టలో ఎఫ్ఐఆర్ నమోదైంది. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌పై ప్రవీణ్ కుమార్ నుంచి వాంగ్మూలం తీసుకున్నారు సిట్ అధికారులు. యాపిల్ మొబైల్‌కి అలర్ట్ మెసేజ్ రావడంతో గతంలో ఫిర్యాదు చేశానని ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఇంటర్ కాలేజీలు ఖాళీ అంటూ కథనాలు

## వైకాపా వంటలపై మండిపడ్డ మంత్రి లోకేశ్

## అబద్దాల రాతలపై చర్యలు

## తప్పవంటూ ఎక్స్‌లో హెచ్చరిక

**అమరావతి,జులై28(నీలగిరి వార్త):**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పని తీరునే లక్ష్యంగా చేసుకొని వైసీపీ ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తోంది. ఆ క్రమంలో వివిధ అంశాలపై అవాస్తవాలను కథనాల రూపంలో వైసీపీకి చెందిన మీడియా ప్రచురిస్తోంది. తాజాగా అటువంటి చర్యలే ఆ పార్టీ మీడియా పాల్పడింది. దీనిపై సింగపూర్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఐటీ-, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి విష పుత్రిక, రోత పత్రిక సాక్షిలో కాలేజీలు ఖాళీ అంటూ అబద్ధాలను వండి ఓ తప్పుడు కథనాన్ని ప్రచురించారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యలో గత ఏడాది కాలంగా మేము తెచ్చిన సంస్కరణల కారణంగా 2025-26 విద్య సంవత్సరంలో దాదాపు 18 శాతం మేర అడ్మిషన్లు పెరిగాయి. డేటా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఈ నెల 31వ తేదీ వరకు అడ్మిషన్లు కొనసాగుతాయి. ప్రకాశం జిల్లా కనిగిరి వంటి మారుమూల ప్రాంతాల్లోని కళాశాలల్లో సైతం అడ్మిషన్లు రెట్టింపు కావడం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరిగిన నమ్మకానికి నిదర్శనం. విద్యార్థులు, అధ్యాపకుల్లో మానసిక ÷-ధసైర్యాన్ని దెబ్బతీసే తప్పుడు రాతలపై ప్రభుత్వం చట్ట పరంగా చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు వైసీపీ మీడియా, నేతలపై లోకేష్ హెచ్చరించారు.

# పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

## గతేడాది పోలిస్తే

## పెరిగిన వినియోగం

## సరఫరాలో అధికారులు

## అప్రమత్తంగా ఉండిలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో

## ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి

## నవీన్ మిట్టల్

**హైదరాబాద్,జులై28(నీలగిరి వార్త):**

గతేడాదితో పోల్చుకుంటే ఈ వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నదని, రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశమున్నందున విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ అధికారులతో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మిట్టల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి విద్యుత్ శాఖకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యుత్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పారిశ్రామిక, వాణిజ్య రంగాలతో పాటు గృహ రంగంలో కూడా భారీ వినియోగం నమోదవుతుంది. దీనికి తోడు, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండటంతో లక్షలాది మోటర్లు నిరంతరం నడుస్తున్నాయి. ఫలితంగా వర్షాల సీజన్‌లో కూడా భారీగా డిమాండ్ నమోదవుతున్నది. గతేడాదిజులై 31 న 13541 మెగావాట్లుగా నమోదయిన గరిష్ట డిమాండ్ ఈ ఏడాది జులై 16న 14.05 శాతం పెరుగుదలతో 15443 మెగావాట్లు-గా నమోదయ్యిందన్నారు. పుష్కలంగా వర్షాలు పడుతుండటంతో నీటి లభ్యత బాగా పెరిగింది. వరి నాట్లు జోరందుకోవడంతో రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో సీఎండీ స్థాయి నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అప్రమత్తంగా వుంటూ ఎలాంటి అవాంతరాలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ వర్షాల సీజన్ లో అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వుంటూ, వర్షాలు కురిసేటప్పుడు తప్పనిసరిగా తమ కార్యాలయాల్లో అందుబాటులో వుంటూ సరఫరా పర్యవేక్షించాలని నవీన్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్లు డా. నర్సింహులు, చక్రపాణి, కృష్ణా రెడ్డి, చీఫ్ ఇంజినీర్లు, సూపెరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# బంజరు భూముల్లో మొక్కలునరకడం దారుణం

## అటవీ అధికారుల తీరుపై వ్యవసాయకార్మిక సంఘం ఆగ్రహం

**ఏలూరు,జులై28(నీలగిరి వార్త):**

కామవరపుకోట మండలం కామవరపుకోట కొండగూడెం వన సంరక్షణ సమితి ని పునరుద్ధరించాలని,కొండగూడెం అడవి బంజరులో పేదలు పెంచిన మొక్కలను ఫారెస్ట్ గార్డు నరకడాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో నాయకులు జిల్లా అటవీ శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం కామవరపుకోట మండల నాయకులు గుమ్మడి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కామవరపుకోట పేద ప్రజలు గత 20 సంవత్సరాలుగా కొండ గూడెం అడవి బంజరులో వన సంరక్షణ సమితి ద్వారా మొక్కలుశ నాటారని జిల్లా అటవీశాఖ అధికారికి వారు వివరించారు. అల్లం చర్ల రాజుపాలెం బీట్, కంఫర్ట్ 225 లో అటవీ బంజరును కామవరపుకోట కు చెందిన వివిధ కులాల పేద ప్రజలు తుప్పల నరికి మొక్కలు నాటి పెంచుతున్నారని వారు తెలిపారు. ఫారెస్ట్ గార్డ్ ఎక్కడ వి.ఎస్ ఎస్ లేదని, పేద ప్రజలు పెంచిన మొక్కలను నిర్దాక్షిణ్యంగా నరుకుతున్నారని వారు డిఎఫ్ఓకు తెలిపారు. తక్షణమే పెరిగిన మొక్కలను నరకకుండా చర్యలు తీసుకోవాలని, ఫారెస్ట్ శాఖ రికార్డులలో కొండ గూడెం వి ఎస్ ఎస్ ఉంటే దానిని పునరుద్ధరించాలని, రికార్డులలో వి ఎస్ ఎస్ లేకపోతే కొత్త వి ఎస్ ఎస్ ను ఏర్పాటు- చేయాలని డిఎఫ్ఓకు వారు విజ్ఞప్తి చేశారు. డీఎఫ్ఓ సతీష్ స్పందిస్తూ ప్రస్తుతం పెరిగిన మొక్కలను నరకకుండా చర్యలు చేపడతామని, వీఎస్ఎస్ ఉంటే దాన్ని సక్రమంగా పనిచేసేలాగా చేస్తామని, వి ఎస్ ఎస్ రికార్డులలో లేకపోతే కొత్త వి ఎస్ ఎస్ ఏర్పాటుకు ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. జిల్లా అటవీ శాఖ అధికారిని కలిసిన వారిలో నాయకులతోపాటు- బందెల ఏసు పాదం, నల్లపోతుల వెంకటేశ్వరరావు, పరసా శ్రీను, బి అబ్రహం, సిహెచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడలిస్టుకు సన్మానం...

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జూలై 28:**

స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్లో ఇటీవల తెలంగాణ యూనివర్సిటీ టాపర్గా నిలిచి గోల్డ్ మెడల్, కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్న మలమంచి గురురాజ్ శర్మ సతీమణి శిల్పకు నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ఆలయ కమిటీ బాధ్యులు,పద్మశాలి సంఘం సభ్యులు సోమవారం శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు మాట్లాడుతూ మహిళలు మలమంచి శిల్పను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదువుకొని అత్యున్నత లక్ష్యాలు సాధించాలని కోరారు. పద్మశాలి సంఘం సభ్యులు చేసిన సన్మానం మమ్మల్ని ఎంతగానో ఆనందపరిచిందని గురురాజ్ శర్మ దంపతులు అన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# AITUC సంగారెడ్డి జిల్లా సహాయ కర్యదర్శి గా సాతిని చిరంజీవి ఎన్నిక

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జూలై 28:**



సంగారెడ్డి జిల్లా AITUC నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఆదివారం AITUC సంగారెడ్డి జిల్లా 4వ మహాసభల సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సంగారెడ్డి జిల్లా AITUC సంగారెడ్డి జిల్లా సహాయకార్యదర్శిగా చిరంజీవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహాయ కర్యదర్శిగా ఎన్నకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు యూసుఖ్ గారికి, రాష్ట్ర కార్యదర్శి నర్సింలు గారికి, జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాల్ ఉద్దీన్ గారికి, డివిజన్ కార్యదర్శి ఆనంద్, .అశోక్,దత్తు రెడ్డి మరియు AITUC జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# నారాయణఖేడ్ పట్టణంలో సిపిఐ నియోజకవర్గ మహాసభ విజయవంతం

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు బరిలో సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జూలై 28:**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సోమవారం సిపిఐ నియోజకవర్గ మహాసభను పార్టీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ బరిలో ఉంటుందని తెలిపారు. నారాయణఖేడ్ పట్టణం స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఎలాంటి అభివృద్ధి లేకుండా వెనుకబడిన ప్రాంతంగా పేరుగాంచిన కావున నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్నికలలో మద్యానికి అమ్ముడుపోకుండా నిజమైన నికార్సైనా అయిన నాయకుడిని ఎన్నుకోవాలని తెలిపారు. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజల పక్షాన ఎప్పటికప్పుడు పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ కార్యవర్గ సభ్యులు రుబినాబేగం,దత్తు రెడ్డి కౌన్సిల్ సభ్యులు చిరంజీవి అశోక్ సిపిఐ నాయకులు పు ప్పల అశోక్ లక్ష్మణ్ ప్రేమ్ కుమార్ రాము సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ వర్గీకరణ చట్టం అమలులో ప్రభుత్వ జాప్యం విద్యార్థులకు శాపం

## కుల ధ్రువీకరణ పత్రాలలో

## అమలు కాని ఎస్సీ వర్గీకరణ

## విద్యా సంవత్సరం ప్రారంభమై

## నష్టపోతున్న ఎస్సి విద్యార్థులు

## ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

## బొంకూరి రాజు



**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జూలై 28**

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు గవర్నర్ ఆమోదం పొంది చట్ట రూపంలోకి వచ్చి వంద రోజులు పూర్తికావస్తున్న చట్టం అమలుకు నోచుకోవడం లేదని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు అన్నారు ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీము అక్తర్ కమిషన్ సిఫార్సులను రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలిపిన అనంతరం ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్ర గవర్నర్ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాజముద్ర వేసి గెజిట్ విడుదల చేశారు అప్పటినుండి చట్టం అమలులోకి వచ్చి 100 రోజులు పూర్తికావస్తున్నప్పటికీ ప్రభుత్వ జాప్యం కారణంగా నేటికీ అమలు కావడం లేదని విమర్శించారు ఈ విద్యా సంవత్సరం నుండి అమలు అవుతుందని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు నిరాశ మిగులుతుంది తహసిల్దార్ కార్యాలయాలలో కుల ధ్రువీకరణ పత్రాలలో ఎస్సీ వర్గీకరణ ఇప్పటివరకు అమలు కాకపోవడం రాష్ట్ర ప్రభుత్వా నిర్లక్ష్య వైఖరి కారణమన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేసి విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుండే న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ నుండి బొంకూరి రాజు డిమాండ్ చేశారు

# అశోక్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సౌండ్ సిస్టం అందజేత

**జడ్పీహెచ్ఎస్ పెద్దములిగల్ పాఠశాలకు సౌండ్ సిస్టం బహూకరణ**

**ఫౌండర్ మిరియాల అశోక్ మిరియాల సుదీప్తి**

దేవరకొండ నీలగిరి వార్త

విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్న అశోక్ సేవా ట్రస్ట్ సేవలు వెలకట్టలేనివని నేరడుగోమ్ము మండలం పెద్దమునిగల్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఒంటెపాక రఘు అన్నారు. సోమవారం పెద్ద మునిగల్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు అశోక్ సేవా ట్రస్ట్ ద్వారా ఫౌండర్ మిరియాల అశోక్ మిర్యాల సుదీప్తి ఆర్థిక సహాయంతో సౌండ్ సిస్టమును బహుకరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం రఘు మాట్లాడుతూ మండలంలోని మారుమూల ప్రాంతాలలోని పాఠశాలలకు అశోక్ సేవా ట్రస్ట్ సేవలు వెలకట్టలేని అని తెలిపారు. దాతృత్వ హృదయం కలిగిన అశోక్ కుటుంబ సభ్యులకు భగవంతుని యొక్క ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీత్రియాల జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఇస్లావత్ మల్లేష్ నాయక్ ,దామోదర్ రెడ్డి , వాజిద్ , పాఠశాల ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థుల సమక్షంలో జన్మదిన వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త

జన్మదిన వేడుకలు నాలుగు గోడల మధ్య కాకుండా నలుగురిలో జరుపుకోవాలని సంకల్పంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం గొప్ప సాంప్రదాయమని దేవరకొండ ఎంపీపీఎస్ గాంధీ నగర్ పాఠశాల హెచ్ ఎం ధనమ్మ అన్నారు. దేవరకొండ పట్టణానికి చెందిన వాసవి క్లబ్ మాజీ అధ్యక్షురాలు లకుమారపు సుకన్య జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లకుమారపు సుకన్య మాట్లాడుతూ పాఠశాల చిన్నారుల ఆనందాలను వెలకట్టలేమని తెలిపారు. భవిష్యత్తులో సైతం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. లయన్స్ క్లబ్ సెక్రటరీ లకుమారపు మల్లయ్య మాట్లాడుతూ తన శ్రీమతి జన్మదినం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వారి ఆశీర్వాదాన్ని పొందుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జి.అన్నపూర్ణ, ఎం. రాధా, స్వాతి, అశోక్, ప్రసన్న, సరస్వతి, అంజన్ , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణాభివృద్ధిలో ప్రతి పౌరుడి పాత్ర కీలకం కమిషనర్ హన్మంతరెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రజల భాగస్వామ్యం లేకుండా పట్టణ అభివృద్ధి సాధ్యపడదని, ప్రతి నివాసితుడూ తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక 48వ వార్డులో 100 రోజుల పట్టణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన మున్సిపల్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే పారిశుద్ధ్య నిర్వహణ, కాంతివ్యవస్థ, చెత్త సేకరణ వంటి అంశాల్లో మెరుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇంటి వద్ద చెత్తను తడిగా, పొడిగా వేరు చేసి ఇవ్వాలన్న సూచనలతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు సూచనలు చేశారు. కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలను ప్రజల నుంచి స్వయంగా తెలుసుకున్నారు. పట్టణం మనందరిది, దీని అభివృద్ధికి మేం పని చేస్తాం, మీరు భాగస్వామ్యం కావాలి" అని కమిషనర్ హన్మంతరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న ,మున్సిపల్ అధికారులు డీ.ఇ.సత్యరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,ఏ.ఇ.తిరుమలయ్య ,ఆర్ .ఐ లు గౌసుద్దీన్ ,ఇండ్ల మనోజ్ కుమార్ ,వార్డు అధికారి యశ్వంత్ ,టీఎంపీ శ్వేత ,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ సయ్యద్ సమ్మి ,హెల్త్ సిబ్బంది, కాలనీ ప్రతినిధులు, మహిళలు, యువత ఈ సమావేశంలో పాల్గొన్నారు.







# ఘనంగా ఆండాళ్ తిరునక్షత్ర వేడుకలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం గోదా అమ్మవారి తిరునక్షత్ర వేడుకలు ఆండాళ్ గోష్టి భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతములతో తిరుమంజన స్నపనం నిర్వహించి పట్టు వస్త్రములతో అలంకరించారు. అమ్మవారికి అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించి, దివ్య ప్రబంధం సేవా కాలం నిర్వహించారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిపి అన్న ప్రసాదాన్ని అందజేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఆలయంలో స్వామివారి, అమ్మవారి భజనలతో కోలాటములతో పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కార్య నిర్వహణ అధికారి వై. శ్రీనివాసరెడ్డి, ఆండాళ్ గోష్టి భక్త బృందం,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# తెలంగాణలో కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజం పాదయాత్ర

**శ్రమదానం పాదయాత్రలు పాల్గొననున్న జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్**

**జూలై 31 నుండి ఆగస్టు 6వ తేదీ వరకు శ్రమదానం పాదయాత్ర**

**పలు నియోజకవర్గాల్లో కొనసాగనున్న మీనాక్షి నటరాజన్ పాదయాత్ర**

**పీసీసీప్రెసిడెంట్ మహేష్ గౌడ్ ధన్యవాదాలు తెలిపిన జూలూరీ ధనలక్ష్మి**

దేవరకొండ నీలగిరి ప్రతినిధి

తెలంగాణాలో కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాదయాత్ర ఖరారైంది అని ఈ పాదయాత్రకు సంబంధించిన పూర్తి వివరాలను టీపీసీసీ ప్రకటించింది అని ఈ పాదయాత్ర గొప్ప అవకాశాన్ని కల్పించిన పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భారత్ జోడోయాత్రి పీసీసీ సంవిధాన్ కమిటీ మెంబర్ టిపిసిసి ప్రచార కమిటీ కార్య నిర్వాహక సభ్యురాలు జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశాను సారం ఈ నెల 31వ తేదీ నుంచి తెలంగాణ ఉమ్మడి జిల్లాల్లో ఒక నియోజక వర్గం లో పాదయాత్ర , శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించనుంది అని తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు అని ఆమె ఈనెల జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాద యాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమా వేశాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి పట్టణంలో సాయంత్రం పాదయాత్ర చేపట్టి ఈ పాదయాత్ర అనంతరం పరిగి లో రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారనీ అదే రోజు సాయంత్రం ఆంధోల్ నియోజకవర్గంలో పాద యాత్ర చేస్తారు.ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు కార్య కర్తల సమా వేశం ఉంటుంది సాయంత్రం 5 గంటలకు ఆర్మూరు లో పాదయాత్ర చేపడతారు అని ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటుంది అని ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్య కర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు అని అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు అని ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేట లో పాద యాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి గాను ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాగూర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , కేతూరి వెంకటేష్, పులి అనిల్‌కుమార్‌లను కో ఆర్డినేటర్లుగా అధిష్టానం నిర్ణయించింది అని కాగా తొలివిడత కార్యక్రమంలో



భాగంగా రంగారెడ్డి జిల్లా పరిగి, మెదక్ జిల్లా ఆందోల్, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్, కరీంనగర్ జిల్లా చొప్పదండి, వరంగల్ జిల్లా వర్ధన్నపేట తదితర నియోజకవర్గాల్లో పాదయాత్ర, శ్రమదానం కొనసాగుతుంది అని ఆమె తెలిపారు..

# కస్తూర్బా ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి

నీలగిరి వార్త/జులై 28/నల్గొండ జిల్లా ప్రతినిది:శంకర్

జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి మండలంలోని కస్తూర్బా ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగింది. విద్యార్థులతో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు విద్యార్థులు అన్ని సబ్జెక్టులో మంచి ప్రావీణ్యం పొందేటట్లు ఉపాధ్యాయులు పనిచేయాలని తెలియజేశారు కిచెన్ రూమ్ లోని ఆహార సామాగ్రిని పరిశీలించడం జరిగింది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాకుండా వాటర్,శానిటేషన్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది విద్యార్థులకు వేడివేడి ఆహార పదార్థాలు అందించాలని సూచించారు కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పార్వతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# వినియోగదారుల మన్నలను పొందాలి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

మహిళలు వ్యాపార రంగంలో రాణించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో తాళ్ల గడ్డ కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ ఎదురుగా లక్ష్మి నరసింహ పెయింటింగ్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారుల మన్నలను పొందినప్పుడే సంస్థలు అభివృద్ధి బాటలో నడుస్తాయని పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులు కనుకు రేణుక మాట్లాడుతూ తమ వద్ద అన్ని రకాల పెయింటింగ్స్ లభిస్తాయని, ప్రతి ఎమ్మార్పీ కొనుగోలుపై 20 శాతం డిస్కౌంట్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిఆర్ ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బుర బాల సైదులు గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్, జీడిబిక్షం, కక్కిరేణి నాగయ్య, కోటేష్, రాజు, రాంబాబు, అనిల్, సతీష్, రాజు, నాని, మహేష్, మహేందర్, గోపి, పిల్లలమర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.



# విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

**తెలంగాణ సాధనలో ఆయన పాత్ర అసామాన్యం**

**వర్థంతి సందర్భంగా మంత్రి పొన్నంప్రభాకర్ నివాళి**

**నివాళి అర్పించిన మంత్రులు, పలువురు నేతలు**

హైదరాబాద్,జులై28(నీలగిరి వార్త):

తెలంగాణ ముద్దుబిడ్డ, విలువల విఖ్యాతకుడు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్ స్మృతి స్థలంలో ఎస్ జైపాల్ రెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన మెమోరియల్ వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిదని అలాగే అభివృద్దే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా గణనీయమైన సేవలం దించారని, ముఖ్యంగా యువతరానికి ఆయన ఆదర్శమని అన్నారు. విద్యార్థిదశ నుండి ఒక లీడర్‌గా, కేంద్ర మంత్రిగా అందించిన మహనీయ సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అజాతశత్రువు కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్మృతి స్థల్ లో పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర మంత్రి, ఎంపీ, రాజ్యసభ సభ్యులుగా ఎన్నో సేవలు అందించారని హైదరాబాద్ మెట్రో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఎంతో కృషి చేశారని అలాగే కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో వివిధ అభివృద్ధి పనులకు పదివేల కోట్ల రూపాయలు అలాగే నల్గొండ జిల్లాకు 400 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. విశిష్ట సేవలు అందించిన వ్యక్తిగా జైపాల్ రెడ్డి ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అందించాలని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం అని, తెలంగాణ రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. స్టూడెంట్ లీడర్ గా, కేంద్ర మంత్రిగా అటు దేశానికి ఇటు తెలంగాణకు ఎన్నో విలువైన సేవలు అందించారని విలువలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారని, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకోవటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. రాజకీయాల్లో మచ్చలేని మనిషిగా ఎదిగారని నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. స్వర్గీయ జైపాల్ రెడ్డి కుటుంబాన్ని శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పరామర్శించారు.స్మృతి స్థల్ లో మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి ఘాట్ నందు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి వాకిటి



శ్రీహరి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాజీ మంత్రులు సంబాని చంద్రశేఖర్, మాజీ ఎంపీలు హనుమంతరావు, రవీంద్ర నాయక్, మధు యాష్కీ గౌడ్ ఎమ్మార్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, స్వర్గీయ జయపాల్ రెడ్డి కుటు-ంబ సభ్యులు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, పుర ప్రముఖులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి మెమోరియల్ వద్ద శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, ఇతర ప్రముఖులు నివాళులు అర్పించారు. జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను నేతలు పరామర్శించారు.

## శ్రీ రాజరాజేశ్వర నిత్యాన్నదానమునకు లక్ష రూపాయల విరాళం.

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి నిజామాబాద్ పట్టణానికి చెందిన మమత రాజేందర్ వారి కుమార్తె కుమారి జి. రష్మిక పేరున ఆలయ నిత్యాన్నదానం ట్రస్ట్ కు రూపాయలు లక్ష విరాళంగా ఆలయ సహాయ కార్యనిర్వ హణాధికారి జి. శ్రవణ్ కుమార్ కి అందజే శారు అన్నదానానికి విరాళం అందజేసిన దాతలకు కార్యనిర్వహణాధికారి ధన్యవాదాలు తెలియజేశారు ఇచ్చట రాజన్న సిబ్బంది తదితరులు ఉన్నారు

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం మొత్తం 204 దరఖాస్తుల రాక

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యా లయాల సముదాయంలోని ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సోమవారం అర్జీలు స్వీకరించారు అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 204 దరఖాస్తులు వచ్చాయి రెవెన్యూ శాఖకు 69 హౌసింగ్ శాఖకు 48 డీఆర్డీఓకు 28 ఎస్డీసీ కి 9 మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 8 జిల్లా పంచాయతీ అధికారి 7 జిల్లా విద్యాధికారికి 6 సెస్ జిల్లా ఉపాధి కల్పన శాఖకు నాలుగు చొప్పున మైన్స్ జిల్లా వైద్యాధికారి డీసీ ఎస్ఓ జిల్లా సంక్షేమ అధికారి ఎస్డీ ఎస్ఎల్ ఆర్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి ఎస్పీ ఆఫీస్ కు రెండు చొప్పున ఎక్సైజ్ శాఖ అటవీ శాఖ ఈఓ ఎస్ఆర్ఆర్ టెంపుల్ వేములవాడ ఎస్ సీ కార్పొరేషన్ సీపీఓ కు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్ జడ్పీ సీఈవో వినోద్ కుమార్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బండ వేణు మిత్ర బృందం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



నిరుపేద కుటుంబానికి చెందిన రామిని వరలక్ష్మి కి బండ వేణు మిత్ర బృందం తరుపున 25 కేజీల రైస్ బ్యాగ్ ను మరియు 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది రామిని వరలక్ష్మి యొక్క పరిస్థితి చూసి బండ వేణు మిత్రబృందం చలించి ఆమె కుటుంబానికి సహాయం చేయాలని అనిపించి బండ వేణు వారి మిత్రబృందం అందరు కలిసి ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఇలాగే ముందు ముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని బండవేణు మిత్ర బృందం తెలియజేశారు ఈ సేవా కార్యక్రమంలో బండ వేణు సింహాచలం హరీష్ చేకుర్తి నవీన్ కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఓదెల నరేష్,టీ గ్యారేజ్ ప్రవీణ్ మామిడి రాములు కట్కమ్ అనిల్ బండవేణు మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి నారాయణ కళ్యాణానికి ముస్తాబైన రేణుక ఎల్లమ్మ ఆలయం ప్రత్యేక పూజల్లో పాల్గొననున్న ప్రముఖులు

నీలాగిరి వార్త ప్రతినిధి



యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం లో నిర్వహించనున్న నాగుల పంచమి వేడుకలు శ్రీ లక్ష్మి నారాయణ కళ్యాణం కోసం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ లక్ష్మి నారాయణ కళ్యాణం నాగుల పంచమి వేడుకలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేయడం జరుగుతుందని లోక కల్యాణం కోసం నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొని దేవతల అనుగ్రహం పొందాలని కోరుకుంటూ బిర్లా ఐలయ్య ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బండ్రు శోభారాణి మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాజీ శాసన మండలి ఉపాధ్యక్షుడు నేతి విద్యాసాగర్ రావు ఆలేరు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి ఉప్పాల శ్రీనివాస్ గుప్తా రాష్ట్ర టూరిజం టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్వేల్ మాజీ శాసనసభ్యుడు తూముకుంట నర్సారెడ్డిబిర్లా ఐలయ్య ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బండ్రు శోభారాణి మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాజీ శాసన మండలి ఉపాధ్యక్షుడు నేతి విద్యాసాగర్ రావు ఆలేరు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి ఉప్పల శ్రీనివాస్ గుప్తా రాష్ట్ర టూరిజం టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిసిసి ప్రధాన కార్యదర్శి గజ్వేల్ మాజీ శాసనసభ్యుడు తూముకుంట నర్సారెడ్డి ఇతర ప్రముకులు పాల్గొంటారని అన్నారు

## భక్తుల ప్రాణాలు కాపాడాలి వెంటనే స్నేక్ క్యాచర్లను నియమించాలి విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి గడప కిషోర్ రావు డిమాండ్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి




దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో భక్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు వర్షాకాలం ప్రారంభమైన తర్వాత ఆలయ పరిసరాల్లో పాములు తరచుగా సంచరిస్తున్నాయి భీమేశ్వరాలయం పార్వతిపురం భీమేశ్వర సదన్ లడ్డు కౌంటర్ పిఆర్ఓ కార్యాలయం గోశాల వద్ద పాములు కనిపిస్తున్నాయని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి గడప కిషోర్ రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు భక్తులు ఆలయ సిబ్బంది ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. చిన్న నిర్లక్ష్యంతోనే ప్రమాదకర సంఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి వెంటనే స్నేక్ క్యాచర్లను నియమించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు గత కొన్ని రోజులుగా ఆలయ ప్రాంగణంలో పాములు సంచరిస్తున్న వీడియోలు ఫోటోలు కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయని దీనివల్ల భక్తుల్లో ఆందోళన మరింత పెరిగిందన్నారు వందలాది భక్తులు ప్రతిరోజు ఆలయాన్ని సందర్శిస్తుండగా వారి భద్రతను నిర్లక్ష్యం చేయడం తగదని ఆయన మండిపడ్డారు పాముల సమస్యను శాశ్వతంగా నివారించేందుకు ఆలయ అధికారులు వెంటనే పాములను పట్టే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పాములు సంచరించే ప్రదేశాలను శుభ్రపరచి వర్షాకాలం కారణంగా ఏర్పడే తడి వాతావరణాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా ఆలయ పరిసర ప్రాంతాల్లో క్రమం తప్పకుండా పురుగుమందులు చల్లడం గడ్డి పొదలను తొలగించడం రాత్రి వేళల్లో సిబ్బంది పర్యవేక్షణ పెంచడం వంటి చర్యలు కూడా తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్ చేశారు.

# నలిగిపోతున్న సింగరేణి నల్ల నేల..

### సింగరేణిలో సికాస అనుబంధంతో దశాబ్దాలుగా పబ్బం గడుపుతున్న అడిగే వారు లేరు.

### కారుణ్య నియామకాలు పొందిన కరుణ లేకపోయి..

### కోల్ బెల్ట్ లో పోస్టింగ్స్ కోసం పోటీ పడుతున్న పోలీస్ శాఖ..

నీలగిరి వార్త ఇన్వెస్టిగేషన్ బ్యూరో:





నాలుగు దశాబ్దాల క్రితం కార్మికుల హక్కుల కోసం పురుడు పోసుకొని అనేక సమ్మెలకు పిలుపునిచ్చిన సింగరేణి కార్మిక సమైక్య ఏ సికాస అనంతరం రెండు దశాబ్దాల వరకు తన కార్యకలాపాలను విస్తృతంగా సాగిస్తూ అనేక హక్కులను సాధించి పారిశ్రామిక ప్రపంచంలో కార్మిక ప్రజల హృదయాలను గెలుచుకొని అంద నంత ఎత్తుకు ఎదిగిన తీరు తెలిసిందే. నాడు ఫ్యూడల్ వ్యవస్థలో అధికారుల జులుం, వెట్టి చాకిరీ, కార్మికుల శ్రమకు సరైన వేతనం, కనీస వసతులు లేక కార్మికులు బ్రతకడానికి భద్రత లేని సమయంలో మద్దిరెడ్డి సమ్మిరెడ్డి అలియాస్ రమాకాంత్, అశోక్ వంటి మరెందరో పోరాటం ప్రాణత్యాగంతో కాంట్రాక్ట్ కార్మికులు పర్మినెంట్ కావడం, మహిళలకు ఉద్యోగ అవకాశాలు, బండ కింద బ్రతుకులకు బరోసా భద్రత లభించిందన్నది నల్ల నేల చరిత్ర చెబుతున్న సత్యం. రమాకాంత్ మృతి చోటుచేసుకుని మూడు దశాబ్దాలు గడుస్తున్న మొన్నటి వరకు మందమర్రి వాస్తవ్యుడు బండి ప్రకాశ్ పేరుతో కోల్ బెల్ట్ వ్యాప్తంగా పలువురిని హెచ్చరిస్తూ సికాస కరపత్రాలు వెలుగులోకి రావడం నేటి తరానికి సైతం తెలిసిందే. అందులో భాగంగానే గతంలో చెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి, రామ గుండం నియోజకవర్గలకు ప్రాతి నిధ్యం వహించిన శ్యాసనసభ్యుల పై కరపత్రాలు వెలుగులోకి రావడం గత సంవత్సరం బెల్లంపల్లి శ్యాసనసభ్యులు అలాగే అక్కడి యువకుడి మరో ఇద్దరు జర్నలిస్ట్ లపై కరపత్రాలు వెలువడిన తీరు అందులోని సారాంశం కొందరి వ్యక్తిగత ప్రయోజ నాలు కోసం పలు విషయాలను చెప్పకనే చెబుతుంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో నిషేధిత మావోయిస్ట్ పార్టీకి అనుబంధంగా ఉన్న వ్యక్తులు, మాజీ మావోయిస్టులు, అర్బన్ మావో యిస్టులు వారందరి కోసం పని చేస్తున్న వ్యక్తులు, శక్తులు, వీధి రౌడీలు, బాధ్యత గల వృత్తిలో ఉన్న కొందురు అధికార పార్టీల సంపూర్ణ మద్దతుతో కోల్ బెల్ట్ రాజకీయాలను శాసించడం కనిపి స్తుంది. సింగరేణిలో కార్మి కులుగా, ఉద్యో గులుగా, అధికా రులుగా ఉన్న మరి కొందరైతే తమకు పూర్వం ఉన్న సికాస అను బంధంతో శ్రమ అంటే తెలియకుండా కాలక్షేపం కోసం మాత్రమే విధులు నిర్వహించడం ఏళ్ళతరబడి ఒకే చోట స్థిరపడటం మంచిర్యాల జిల్లాలో కనిపిస్తుంది. ఏరియా స్థాయి నుండి పార్లమెంట్ వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలలో పంచాయతీలు పైరవీలు చేస్తూ అధికారంలో నాడు తెరాస ఉన్న నేడు కాంగ్రెస్ ఉన్న అంత మనదే అంటూ పాలకుల పంచన చేరి వారి వ్యక్తిగత సహాయకులుకు హెూటల్ లో సూట్ ఏర్పాట్లు చేసి వారి మెప్పు పొందు తుండటం ప్రజాప్రతినిధుల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ మాజీ మావోయిస్టుల ఇల్లీగల్ కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు కనిపిస్తుంది. మరోవైపు సింగరేణిలో కారుణ్య నియామకాలు అందిస్తు విప్లవాత్మక మార్పులుకు సంస్థ శ్రీకారం చుట్టిన కొందురు యువకులు విధులకు హాజరు కాకపోవడం జరు గుతుంది. యువకులు పని వత్తిడి, మానసిక వేదనతో ఉన్నవారు అధికంగా కనిపించడం యువకులను ఇబ్బందులకు గురి చేసే వారు అధికంగా ఉండటం యువ కార్మికుల సమస్యలు పరిష్కారం కాక పోవడం ఒకెత్తయితే మావోయిస్ట్ అను బంధం రాజకీయ పలుకుబడి ఉన్నవారు దశాబ్దాలుగా గనుల పై పబ్బం గడుపు తుండటం బహిరంగ కనిపిస్తుంది. రాష్ట్ర ఏర్పాటు అనంతరం జిల్లాలో అయితేనేం రామగుండం కమిషనరేట్ పరిధిలో అయితేనేం ఉన్నతస్థాయి పోలీస్ అధికారులు తరుణ్ జోస్, విక్రమ్ జిత్ దుగ్గల్, విశ్వజిత్ కాంపాటి, ఎస్. ఎమ్. విజయ్ కుమార్, రమణ రెడ్డి, ఈశ్వర్ రావు వంటి అధికారులు ప్రత్యేక చొరవతో ప్రజాప్రతినిధుల అండతో కోల్ బెల్ట్ ను శాసిస్తున్న శక్తుల బడతాం పట్టి నిషేధిత కార్యకలాపను కూకటివేళ్లతో తొలగించే పని చేసిన క్రమంలో రాత్రికి రాత్రి బదిలీలు కావడం సహజమైన తేరే అనుకోవడం తలపిస్తుంది. నిఘా శాఖకు చెందిన పోలీస్ ఉద్యోగులు రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులతో, మాజీ మావోయిస్టులు, రౌడీలతో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇతర లావాదేవీలు చేయడంతో బెల్ట్ లో లా అండ్ ఆర్డర్ పట్ల లెక్కలేకుండా వ్యవహరించడం షరా మామూలుగా మారింది. జిల్లాలో ఇద్దరు ప్రజాప్రతినిధులకు దూరం పెరిగిన నేపథ్యంలో సదురు ప్రజాప్రతినిధుల అనుచరులు ఇద్దరు నాయకులు ఓ సి.ఐ పోస్టింగ్ కోసం ఐదు లక్షల రూపాయలు తీసుకున్నట్లు జిల్లాలో చర్చకు తెరలేచింది. మావోయిస్ట్ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో డీజీపీ స్థాయి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుంటే తప్ప కోల్ బెల్ట్ లో అర్బన్ మావోయిజం అంతరించి పరిస్థితి లేదన్నది స్పష్టం.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



ట్రాక్టర్ ఇసుక రవాణకు 1500 కంటే ఎక్కువ ఛార్జ్ చేస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలి మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని రెసిడెన్షియల్ స్కూల్స్ లను రెగ్యులర్ గా తనిఖీ చేయాలి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మండలాల వారిగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు మార్కింగ్ చేసిన నిర్మాణం జరుగుతున్న ఇండ్లు వాటి పురోగతి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వం 8 వేల 811 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 5011 ఇండ్ల మార్కింగ్ జరిగిందని, 1485 ఇండ్లు బేస్మెంట్ స్థాయికి, 122 గోడల దశ వరకు, 50 ఇండ్లు రూఫ్ వరకు నిర్మాణం జరిగాయని తెలిపారు శ్రావణ మాసంలో పెండింగ్ ఇండ్ల మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి కమిటీ పని చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన యాప్ లో సర్వే వివరాల నమోదు రెండు రోజులలో పూర్తి చేయాలని ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యే విధంగా అధికారులు లబ్ధిదారులతో చర్చలు జరపాలని కలెక్టర్ తెలిపారు. నగదు సమస్య ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు కార్యచరణ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని లబ్ధిదారులకు ప్రభుత్వ తరపు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని మన దగ్గర పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోనే కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, మోడల్ స్కూల్స్ లను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యా సంస్థల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉన్నాయా నీరు నిల్వ ఉంటుందా విద్యార్థులకు అందించే ఆహార త్రాగునీటి నాణ్యత ఎలా ఉంది వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు ఈ సమావేశంలో పిడి హౌసింగ్ శంకర్ రెడ్డి మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబంన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో విలిన గ్రామమైన కొనాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెదిరే రాజేశంగౌడ్ తండ్రి అనారోగ్యంతో చనిపోయిన కుటుంబాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సోమవారం రాత్రి వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాజీ కౌన్సిలర్ తుమ్ మధు మాజీ సర్పంచ్ సాయిని అంజయ్య తదితరులు ఉన్నారు





## తెలంగాణ నేషనల్ ఓపెన్ కరాటే గ్రాండ్ ఛాంపియన్ షిప్ కప్ గోల్డ్ మెడల్స్ సాధించిన కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థి ఉప్పుల పవన్ రాజ్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో కిడ్స్ కాన్వెంట్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న ఉప్పుల పవన్ రాజ్ తండ్రి ఉప్పుల దేవరాజ్ కు హైదరాబాద్ లోని మేడ్చల్ లక్ష్మి గార్డెన్స్ లో నిర్వహించిన తెలంగాణ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 లో నిర్వహించిన కరాటే పోటీల్లో గ్రాండ్ ఛాంపియన్ షిప్ కప్ రెండు గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగింది ఈ గోల్డ్ మెడల్స్ సర్టిఫికెట్స్ ని సినిమా హీరో సుమన్ చేతులు మీదుగా అందుకోవడం జరిగింది మా పాఠశాలలో చదువుతున్న ఉప్పుల పవన్ రాజ్ కు కరాటే లో గోల్డ్ మెడల్స్ సాధించడం మాకు ఎంతో సంతోషంగా ఉంది అనికరస్పాండెంట్ నరాల దేవేందర్ తెలియజేశారు కిడ్స్ కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా ఉప్పుల పవన్ రాజును అభినందించారు అలాగే కిడ్స్ కాన్వెంట్ స్కూల్ టీచర్స్ విద్యార్థులు పవన్ రాజును అభినందించారు



# సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలి.

## తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఏఐటియుసి భవన నిర్మాణ కార్మికులు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

జీవో నెంబర్ 1217 రద్దు చేసి, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని శ్రీ సిద్ధి వినాయక ఎలక్ట్రికల్ ప్లంబింగ్ యూనియన్ అధ్యక్షులు జి.కళ్యాణ గంగాధర్ రావు, కార్యదర్శి దాడి శివకుమార్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ పిలుపు మేరుకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంవద్ద సోమవారం ధర్నా నిర్వహించి, వినతిపత్రం తహసిల్దార్ రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న 46 వేల క్లైములను పరిష్కరించి నిధులు మంజూరు చేయాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం బోర్డు నుండి వాడుకున్న బోర్డు నిధులను తిరిగి బోర్డుకు జమ చేసే చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పథకాలతో సంబంధం లేకుండా 1996 చట్టం అమలు చేసి 12 రకాల సౌకర్యాలు అందించాలన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిత్యం కల్పించాలని, లేబర్ కార్యాలయాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి సిబ్బంది కొరత లేకుండా చూడాలని, కొత్త గుర్తింపు కార్డులు ఇచ్చి పాత కార్డులను రెన్యువల్ చేయాలని, భవన నిర్మాణ కార్మిక సంఘాలతో వెంటనే మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలు తెలుసుకోవాలని కోరారు. 1996 చట్ట ప్రకారం 50 సంవత్సరములు నిండిన భవన నిర్మాణ కార్మికులకు 6 వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.



# ఎత్తు పోతల పథకం విద్యుత్ ట్రాన్స్ఫర్ దగ్ధం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పైడిమెట్ట ఎత్తిపోతల పథకం వద్ద ఆదివారం అర్ధరాత్రి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ షార్ట్ సర్క్యూట్తో దగ్ధమైంది. ట్రాన్స్ ఫార్మర్లోని ఆయిల్ అంటుకోవడంతో మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. రైతు సంఘం నాయకులు సమాచారం అందించడంతో కొవ్వూరు అగ్నిమాపక అధికారి వేణు వారి సిబ్బంది మంటలను అదుపు చేశారు. సోమవారం కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు స్థానిక తెలుగుదేశం నాయకులతో కలిసి దగ్ధమైన ఎత్తు పోతలపథకం ట్రాన్స్ఫర్ ను సందర్శించారు. సంబంధిత అధికారులను అగ్నిప్రమాదం జరగడానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ ఎత్తుపోతల పథకం 2006 లో స్థాపించారని అప్పటినుండి మోటర్లు ట్రాన్స్ఫార్మర్లు అలానే ఉన్నాయని దాని కారణంగానే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని అన్నారు గతంలో కూడా ఇదే ట్రాన్స్ఫర్ ని కాలిపోతే రిపేర్ చేశారని రైతుల పంటలకు నీరు అందించడానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి తొందరగా ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల ఎమ్మార్వో లక్ష్మీ లావణ్య, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, ఏఎంసీ చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్, తాళ్లపూడి మండలం తెలుగుదేశం అధ్యక్షులు నామన పరమేష్, పైడిమెట్ల ఎత్తిపోతల పథకం చైర్మన్ ముళ్ళపూడి రామచంద్రరావు వైస్ చైర్మన్ గన్ని సత్తిబాబు డైరెక్టర్ మండ గోవిందరాజు తాడిపూడి తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నా సత్యనారాయణ జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గంట కృష్ణ, ఎలక్ట్రికల్ ఏఈ జి శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులు కూటమి నాయకులు, పాల్గొన్నారు.





# మహాప్రస్థానం క్రింద ఆర్థిక సాయం అందజేత

**అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**


అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ ఈ ఏడాది ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన మహా ప్రస్థానం పథకానికి మంచి ఆదరణ లభిస్తుంది. ఇప్పటికే అనేకమంది మృతుల కుటుంబాలకు మహాప్రస్థానం పథకంలో లక్షలాది రూపాయలను అందజేశారు. దానిలో భాగంగా అనకాపల్లి జిల్లా పరవాడ రూరల్ వాసవి క్లబ్ సభ్యులు మోటమర్రి సత్యనారాయణ ఈనెల 25న మృతి చెందారు. ఆ కుటుంబానికి సోమవారం జిల్లా గవర్నర్ కే పూర్ణిమ 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఫాస్ట్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ పచ్చిగోళ్ళ సతీష్ తో కలిసి మృతుని భార్య వరలక్ష్మీనీ పరామర్శించి ఆ మొత్తాన్ని అందజేశారు. ఈ పథకానికి చైర్మన్గా వ్యవహరిస్తూ.. ఆర్థిక సహకారం అందిస్తున్న సెంథల్ కుమార్ , అంతర్జాతీయ అధ్యక్షులు రామకృష్ణకు ఈ సందర్భంగా మృతిని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తెలిసిన వెంటనే స్పందించి పచ్చిగోళ్ళ సతీష్, వంకాయల కృష్ణ గవర్నర్కు తెలియజేసి తమకు ఆర్థిక సాయం చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ కార్యదర్శి
కె వి సత్యనారాయణ పాల్గొన్నారు.




# పేకాట రాయుళ్లు అరెస్ట్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో పేకాట ఆడుతు న్నారనే సమాచారం తో తాళ్లపూడి ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో పేకాట శిబిరాలపై పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 9,720 రూపాయల నగదు సీజ్ సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే వాటిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు మండలంలో నిరంతరం డ్రోన్ నిఘా ఉందని అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరిని ఉపేక్షించేది లేదు అన్నారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ ఫణి కుమార్, సురేష్ పాల్గొన్నారు.



# ముమ్మరంగా వాహనాల తనిఖీ

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

మావోయిస్ట్ వారోత్సవాలు సందర్భం గా ముంచిగిపుట్ జంక్షన్ లో సీఆర్పీఎఫ్, సివిల్ పోలీస్ లు కలిసి ముమ్మరంగా తనిఖీ లు నిర్వహించారు. ముంచంగి పుట్టు ఎస్సై జె రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు వాహనాలను పరిశీలించడమే కాకుండా అను మానితుల వివరాలు తెలుసుకుని పంపిస్తున్నారు. ఈ ప్రాంతంలో తిరుగుతున్న వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించడమే కాకుండా అనుమానితులను పూర్తి స్థాయిలో విచారించి వారి వివరాలు తెలుసుకొని పంపిస్తున్నారు.



# తైక్వాండో పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లా కు12 బంగారు పతకాలు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఈ నెల 25నుండి 28 వరకు విజయవాడలోని మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో10 వ ఓపెన్ జాతీయ స్థాయి తైక్వాండో క్యోరుగి, పూమ్ సే పోటిలు జరిగాయి.ఈ పోటిలో ఉమ్మడి విశాఖ జిల్లా క్రీడాకారులు12 బంగారు ,రజతం 6, కాంస్య పతకాలు13 సాధించారు. విశాఖపట్నం జిల్లా చోడవరం కు చెందిన క్రీడాకారులు చుక్కల లాస్య 1బంగారు,1రజతం , యమ్ రవి చంద్ర బంగారు ,రజతం యమ్ శరణ్య 2 రజతం పతకాలు, జి వి శసి వర్ధన్ కుమార్, యన్ రిషితాంజాలి, బి పర్నిక అరోహి 2 కాంస్య ,యన్ కేశవర్ధన్,వి ఇషిత శారదా,షేక్ సభీన ఆజ్మీ లు కాంస్య పతకాలు,ఆరిలోవ సహస్ర స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు కొల్లిపార తన్విత్ ఉదయ్ 3 బంగారు పతకాలు ,గండి కారుణ్య సందీప్ 2 బంగారు పతకాలు,ఎ ధనుష్ 1 బంగారు, 2 రజతం,డి ధక్షిత రెడ్డి ,డి రుద్రాక్ష రెడ్డి, బి రాఘవ లు బంగారు పతకాలు సాధించగా, అనకాపల్లి చెందిన విద్యార్థులు జి భరద్వాజ్, బి కార్తీక, జి జాహ్నవి జయశ్రీ లు కాంస్య పతకాలు సాధించారు. క్యోరుగి, పూమ్ సే లో పతకాలు సాధించిన క్రీడాకారుల ను, అలాగే సీనియర్ కోచ్ కె ప్రదీప్ కుమార్, కోచ్ గండి శేఖర్ బాబు, రీఫరీ అండ్ జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ చవల చంద్ర శేఖర్ ల ను తైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ ఇండియావైస్ ప్రెసిడెంట్,ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు టి హర్ష వర్ధన్ ప్రసాద్, అభినందనలు తెలియజేశారు అని, ఉమ్మడి విశాఖ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పల్లం మురళీకృష్ణ తెలిపారు.




# విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి ఎస్సై సంజీవరెడ్డి

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జులై 28:**

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్యే లక్ష్యంగా ముందుకు సాగాలని గట్టుపల్ ఎస్సై సంజీవరెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం గట్టుప్పల్ మండల కేంద్రంలోని హైస్కూల్లో విద్యార్థులకు నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేటి సమాజంలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్ కు అలవాటు పడిన యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. పిల్లల భవిష్యత్తుకు పి ఓ సి ఎస్ ఓ చట్టం కీలకం, సైబర్ నేరాలు జరగగానే 1930, కాల్ చేయాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు అభిప్రాయపడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపడితే విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడంతోపాటు భద్రతపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కౌన్సిలర్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత పాలకులదే అని, మున్సిపాలిటీ, పంచాయతీల్లో డ్రెయిన్లు, వీధి దీపాలు, చెత్త తొలగింపు, మంచినీటి సరఫరా ఈ నాలుగు ప్రజల అవసరాల్లో ప్రధానమైనవి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన జరిగిన కొవ్వూరు పురపాలక సంఘం సాధారణ సర్వ సభ్య సమావేశానికి హాజరయ్యారు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలో సుపరిపాలనలో తొలిఅడుగులో బాగంగా పర్యటించి నప్పుడు వీధి దీపాలు డ్రైనేజీలు, పారిశుద్ధ్యం , తాగునీరు ప్రధాన సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేశారన్నారు. పట్టణంలో పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పుష్కరాల నేపద్యంలో పట్టణ సుందరీకరణలో బాగంగా రుడా చైర్మన్ ద్వారా నిధుల మంజూరుకు కృషి చేస్తానని, రెండు, మూడు కోట్లకు అవసరమైన అంచనాలను తయారు చేసి ఇవ్వాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. గోదావరి ట్యాంక్ బండ్ పార్క్ అభివృద్ధిలో భాగంగా పరిశీలన, ఎస్టిమేషన్ తయారు చేసేందుకు సంబంధిత అధికారులు మంగళవారం పరిశీలనకు వస్తున్నారని, మున్సిపల్ అధికారులు హాజరై వారికి సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా పట్టణంలోని కౌన్సిలర్ల సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. కౌన్సిలర్ కంటమణి రమేష్ బాబు మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, పట్టణంలో పారిశుధ్యం, మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. టీడీపీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ సురపనేని చిన్ని మాట్లాడుతూ లేఔట్ లలో మంచినీటి సరఫరా, పాత పైప్ లైన్ల మార్పు, చెత్త, పిచ్చి మొక్కలు పెరిగిన కాలీ స్థలాల యజమానులకు నోటీసులు పంపారని, ఆ సమస్యపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో సభ ముందు ఉంచాలని కోరారు. మున్సిపల్ కమీషనర్ జి సందీప్ సభ్యులకు వివరణ ఇచ్చారు 69.16 లక్షల పనులకు ఆమోదం సర్వసభ్య సమావేశం లో 68 లక్షల16 వేల 439 వందల 83 పైసలకు సంబంధించి పనులకు ఆమోదం తెలిపారు. పూర్తైన పనులకు సంబంధించి 18 లక్షల 31 వేల 723 వందలు, వివిధ పనులకు సంబంధించి, పరికరాల కొనుగోలు నిమిత్తం 40 లక్షల 84 వేల 716 వందల 83 పైసల చెల్లింపులకు ముందస్తు ఆమోదం తెలిపారు. ఎంజిఎఫ్ -001, 002 కు సంబంధించి ప్రారంభ నిల్వ 13 కోట్ల 43 లక్షల 96 వేల 740 ఉండగా, వ్యయం 1 కోటి 65 లక్షల 41 వేల 035 పోగా 11 కోట్ల 78 లక్షల 55 వేల 705 ముగింపు నిల్వను చూపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.




# నీలగిరి వార్తకు స్పందన

## చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ ను తనిఖీ చేసిన అధికారులు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ లో కనీస వసతులు కరువు కనపడని నేమ్ బోర్డు పై "ఇది చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్" అంటూ ఈనెల 26 న నీలగిరి వార్త లో వచ్చిన వార్తకు స్పందనగా సోమవారం అనకాపల్లి జిల్లా ప్రజా రవాణా అధికారి వి. ప్రవీణ అనకా పల్లి డిపో పరిధిలో కలిగిన చోడవరం బస్ స్టేషన్ ను పరిశీలించారు. కార్గో లాజిస్టిక్స్ కౌంటర్ ని తనిఖీలు జరిపారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లో ప్రయాణికులకు అందుతున్న సేవలు కనీస వసతులపై ఆరా తీశారు. బస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, ప్రయాణికులకు అందించే సేవలు పై డ్రైవర్, కండక్టర్ లతో మాట్లాడారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నేమ్ బోర్డు ఏర్పాటు, తాగునీరు, తదితర సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. పార్సిల్ కౌంటర్ నందు గల డెలివరీ అవ్వని పార్సిల్ అన్నిటిని కూడా పరిశీలించి కస్టమర్లు కాల్ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ గౌరీ పాల్గొన్నారు.




# సుభాష్ మృతి టిడిపి పార్టీకి తీరని లోటు, టిడిపి డివిజన్ నాయకులు పాండురంగ స్వామి

**ముచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**



అల్లూరి జిల్లా ముంచంగిపుట్ మండలం కడుతుల గ్రామానికి చెందిన స్థానిక కాంట్రాక్టర్ టిడిపి కార్యకర్త గెమెల. సుభాష్ అనారోగ్యంతో స్వర్గస్థులయ్యారని టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి తెలుసుకొని సుభాష్ గ్రామానికి చేరుకొని వారి పార్థివ దేహాన్ని పూలమాల వేసి ఘన నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేస్తూ సుభాష్ నీ స్మరించుకుంటూ అందరితో కలివిడిగా ఉంటూ ఆప్యాయంగా పలకరించి కలిసి మెలిసి ఉండేవాడని ఆయన టిడిపి పార్టీ పట్ల అభిమానంతో ఆయన యొక్క సహాయ సహకారం అందించే వాడని అలాంటి వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో గీతం హాస్పిటల్ లో వైద్యం పొందుతూ స్వర్గస్థులు అయి మాన మధ్య లేకపోవడం అందరికీ తీరని లోటని పాండురంగ స్వామి స్మరించు కున్నారు. వారితో పాటు ముంచంగిపుట్టు టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, కిల్లో బలరాం, గిడ్డంగి రాంమూర్తి, సిపిఎం సర్పంచ్ కొర్ర త్రినాధ్, కీరసాని లైకోన్, రాందాస్, సోనాదొర్ అలానే కుటుంబ సభ్యులు పాల్గొని నివాళులు అర్పించారు.

# పాత్రికేయులు విశ్వసనీయతతో కూడిన విశ్లేషణాత్మక వార్తలను రాయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పాత్రికేయులు విశ్వసనీయతతో కూడిన విశ్లేషణాత్మక వార్తలను రాయాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యా రాణి అన్నారు. రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని కరీంబాద్ లో గల తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వ హించిన వృత్తి నైపుణ్యత శిక్షణ ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ నిజనిర్ధారణ జర్నలిజంలో ఒక ముఖ్యమైన భాగమనీ, జర్న లిస్టులు కచ్చితంగా నిజాలను నిర్ధారించుకున్న తర్వాతే నిర్భయంగా వార్తలు రాయాలన్నారు. జర్నలిస్టులు వార్తల గురించి సమగ్ర పరిశోధన చేసి మూలాలను తనిఖీ చేసి, సమాచారం యొక్క ఖచ్చితత్వాన్ని నిర్ధారించి తదుపరి వార్తలు రాయాలన్నారు. జర్నలిస్టులు వృత్తిపరమైన నియమాలను పాటించాలన్నారు. ఖచ్చితమైన నమ్మదగిన సమాచారం అందించడం ద్వారా జర్నలిస్టు సమాజానికి సేవ చేసిన వారు అవుతారు అన్నారు. నైతిక విలువలు పారదర్శకత కలిగిన వార్తలు రాసినప్పుడే జర్నలిస్టులపై ప్రజలకు గౌరవం పెరుగుతుందన్నారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వార్తల సేకరణ సులభమవుతుందన్నారు. భవిష్యత్తులో పత్రికల నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించనుందన్నారు. జెడ్పి సీఈఓ రామిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు పక్షపాతం లేకుండా పారదర్శకంగా వ్యవ హరిస్తూ వార్తలు సేకరించాలన్నారు. జర్న లిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి అను సంధానం గా ఉండాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో వార్త వైరల్ గా మారుతోందని, సామాజిక మాధ్యమాల్లో ఒకే అంశాన్ని పదే పదే ప్రచారం చేస్తూ అబద్దాన్ని నిజం చేసేందుకు పోటీ పడుతు న్నారని, ఈ నేపథ్యంలో పాత్రికేయులు సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డేటా జర్నలిజం గురించి తెలుసుకోవాలన్నారు. రెండో రోజు జరిగిన శిక్షణ తరగతుల్లో 99 టీవీ స్టేట్ బ్యూరో



తోట భావనారాయణ గ్రామీణ వార్తలు, ఎలక్ట్రానిక్ మీడియాపై వివరించారు. పరిశోధనాత్మక కథనాల చీఫ్ ఎడిటర్ ఉడుముల సుధాకర్ రెడ్డి పరిశోదాత్మక కథనాలు, నేర వార్తలు, ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్ తదితర అంశాల గురించి కూలం కశంగా వివరించగా, దిశ దినపత్రిక చీఫ్ ఎడిటర్ మార్కండేయ వార్త కథనాలు, ప్రత్యేక కథనాలను రాసే సమయంలో పరిగణలోకి తీసుకోవాల్సిన అంశాల గురించి వివరంగా తెలిపారు. అనంతరం శిక్షణ తరగతులకు హాజరైన పాత్రికేయులకు ముఖ్య అతిథులు ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్య దర్శి వెంకటేశ్వరరావు, మేనేజర్ శైలేష్ రెడ్డి, డబ్ల్యూ జే ఐ జే యు అధ్య క్షులు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్య దర్శి మట్ట దుర్గా ప్రసాద్, డి పి ఆర్ ఓ అయూబ్ అలీ, తాళ్ల పద్మావతి విద్యా సంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్ డాక్టర్ వరుణ్, పాత్రికేయులు తది తరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రంలో యువత సాధికారత కోసం.

## లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



తెలంగాణ రాష్ట్రంలో యువత సాధికారతకు కేంద్రం చేపడుతున్న కార్యక్రమాలపై లోక్‌సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రశ్నించారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, వ్యవస్థాపకత లక్ష్యంగా తీసుకొచ్చిన పథకాల వివరాలను తెలియ జేయలని కేంద్ర మంత్రిని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక ఉపాధి మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈ మేరకు సమాధానం ఇచ్చారు. రాష్ట్రీయ యువ సశక్తికరణ్ కార్యక్రమ్ , నేషనల్ సర్వీస్ స్కీమ్ మరియు భారత్ వంటి కార్యక్రమాలు తెలంగాణలో అమలవుతున్నాయని వివరించారు. భారత్ 2025-26 వార్షిక ప్రణాళికలో భాగంగా వరంగల్ సహా రాష్ట్రంలోని జిల్లాల్లో "ఏక్ పెడ్ మా కే నామ్", "స్కిల్స్ ఫర్ సక్సెస్", "జిల్లా స్థాయి క్రీడా పోటీలు", "విక్షిత్ భారత్ - యువ ఉత్సవ్" లాంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇక తాజాగా ప్రకటించిన ?2 లక్షల కోట్ల ప్రధానమంత్రి ప్యాకేజీ ద్వారా ఐదేళ్లలో 4.1 కోట్ల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాలు లభిస్తాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..లి ఖేలో ఇండియా", "ఫిట్ ఇండియా", "పిఎమ్ఈజీపీ", "స్కిల్ ఇండియా మిషన్" వంటి జాతీయ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో మరింత వేగవంతం చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభ కలిగిన యువత ఉన్నారని తెలిపారు. వారికి సరైన అవకాశాలు కల్పిస్తే, వారు జాతీయ అభివృద్ధికి దోహదపడతారని తెలియజేశారు. రాష్ట్ర యువతకు ప్రాముఖ్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.

# ఫార్మా భూములపై హామీ

## ఎమ్మెల్యేల మల్‌రెడ్డి

## ఇంటిముందు రైతుల ధర్నా

హైదరాబాద్,జులై28(నీలగిరి వార్త):

ఎన్నికల్లో ఫార్మా భూములపై ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఇంటిని రైతులు ముట్టడించారు. దిల్‌షుక్‌నగర్‌లోని తిరుమలహిల్స్‌లోని ఎమ్మెల్యే ఇంటి ముందు యాచారం మండలానికి చెందిన 300 మంది బాధిత రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ- ఆధ్వర్యంలో ప్లే కార్డులు పట్టు-కుని రైతులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి,ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వ్యతిరేకంగా పెద్ద నినాదాలు చేస్తూ, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చేవరకు ఇక్కడినుంచి వెళ్లేదిలేదని నిరసనకు దిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫార్మాసిటీ-ని రద్దుచేస్తామని, ఫార్మా బాధిత రైతులకు భూములను తిరిగి ఇస్తామని ఎమ్మెల్యే రంగారెడ్డి హామీ ఇచ్చారని,అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నానేటికి సమస్యలను పరిష్కరించలేదని రైతులు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫార్మాసిటీ-పై స్పష్టమైన ప్రకటన చేయాలని, ఫార్మాకు ఇవ్వని 2500 ఎకరాల భూమిని తిరిగి రైతుల పేరును ఆన్‌లైన్‌లో ఎక్కించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితా నుంచి ఈ భూములను వెంటనే తొలగించాలన్నారు. రైతులకు రైతు భరోసా,రైతు బీమా,పంట రుణం,రుణమాఫీలతో పాటు- తమ భూములను అమ్ముకునేం దుకుగాను రిజిస్ట్రేషన్‌ల పక్రియకు అనుమతించాలని రైతులు డిమాండ్ చేశారు. ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కె.సరస్వతి, నాయకులు గణేష్,సామ నిరంజన్, నారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి,సందీప్‌రెడ్డి తదితరులతో పాటు- మండలంలోని ఫార్మా బాధిత రైతులు భారీ ఎత్తున ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# ఐసిసిసి సమన్వయం తో పారిశుద్య నిర్వహణ జరగాలి

## నగర మేయర్ గుండు సుధారాణి.

## శానిటేషన్ ఐసిసిసి అధికారులు సిబ్బందితో సమావేశం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి)సమన్వయం తో పారిశుద్య నిర్వహణ జరగాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో శానిటేషన్, ఐసిసిసి అధికారులు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ
కమర్షియల్ గార్బేజ్ కు సంబంధించి జవాన్లు రోజు వారిగా చేస్తున్న చేత్తకు సంబంధించిన సమాచారాన్ని ఐసిసిసి కి అందజేయాలని, బట్టల బజార్ ప్రాంతానికి సంబంధించి సుమారు 40 మంది జవాన్లు విధులు నిర్వహిస్తున్నారని, రోజువారీగా వారు చెత్తను ఏ మేరకు సేకరిస్తున్నారని, ఇందుకు సంబంధించిన జియో టాగింగ్ తో పాటు సమయపాలన పాటిస్తున్నారా లేదా అనే సమగ్ర సమాచారం సేకరించాలని, 4 వ డివిజన్ పరిధి లోని పెద్దమ్మ గడ్డ ప్రాంతంలో నేషనల్ హైవే కు సంబంధించిన రోడ్డు సమస్యాత్మకంగా ఉందని, అట్టి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని, అన్ని వాహనాలకు ట్రాకింగ్ పాయింట్ ను ఏర్పాటు చేయాలని, ఐసిసిసితో సమన్వయం చేసుకుంటూ ఏ వాహనం ఏ ప్రాంతంలో ఎంతసేపు పని చేసింది, ఎంత కలెక్ట్ చేసింది, సంబంధిత సమాచారం తెలుసుకోవాలని ట్రాకింగ్ చేయాల్సిన పరిస్థితులు ఏర్పడితే సంబంధిత డ్రైవర్ తో మాట్లాడడానికి వీలుగా నంబర్లు అందుబాటులో ఉండాలని, ఈ వాహనాలకు సంబంధించిన రోజు వారి డేటా అందజేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ కు సంబంధించి సుమారు 550 వాహనాలు పనిచేస్తున్నాయని ఇందుకు సంబంధించిన డ్రైవర్ల సమాచారం అందుబాటులో ఉందని ప్రతీ డ్రైవర్ ఎంత ఉత్పత్తిని సాధిస్తున్నారు సంబంధిత సమాచారాన్ని సేకరించాలని, 180 బ్లాక్ పాయింట్లకు సంబంధించి డ్రైనేజీలను జవాన్లు శుభ్రం చేయిస్తున్నారో లేదో చూడాలని చేయడానికి ముందు చేసిన తర్వాత సంబంధిత ఫోటోలను పంపించాలని వాటికి జియో ట్యాగ్ చేయాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ నరేందర్ గోల్కొండ శ్రీను ఐ టి మేనేజర్ రమేష్ సానిటరీ ఇన్స్పెక్టర్ లు ఐ సి సి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ ఆవరణ లో మొక్కలు నాటిన మేయర్

## మేయర్ జన్మదినం సందర్భం గా వన మహోత్సవ కార్యక్రమం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి జన్మదినాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లోని కాకతీయ మ్యూజికల్ గార్డెన్ సమీపం లో బల్దియా హార్టికల్చర్ ఆధ్వర్యం లో సోమవారం ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమం లో భాగం గా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# డాక్టర్స్ కాలనీ 2 బోనాల ఉత్సవ సమితి అధ్యక్షునిగా. కొంతం.సంగీత్

## హర్షం వ్యక్తం చేసిన డాక్టర్స్ కాలనీ వాసులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పోచమ్మ బోనాల ఉత్సవ సమితి అధ్యక్షునిగా కొంతం సంగీత్ సోమవారం మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డాక్టర్స్ కాలనీ 2, వివిధ కమిటీలు కాలనీవాసులు రెండు సంవత్సరాల పదవి కాలానికి గాను పోచమ్మ బోనాల ఉత్సవ సమితి అధ్యక్షునిగా మరోసారి కొంతం సంగీత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పోచమ్మ బోనాల ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులుగా శ్రీరామ్ చంద్రశేఖర్, యతిరాజు నరసింహ, అడిగొప్పుల సంపత్ ఉపాధ్యక్షులుగా కాశెట్టి వేణు, బూర రమేష్, తుమ్మ సతీష్, గుర్రం చంద్రశేఖర్, బాసాని కరుణాకర్, బొల్లు సందీప్, వేల్పుగోండ రవీందర్, వల్లాల సాయి ప్రధాన కార్యదర్శిగా చిలుక శ్రీధర్ కోశాధికారిగా బైరి నర్సయ్య సహాయం కోశాధికారిగా తాటిపాముల రమేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా జంజర్ల మనీరాజు, మార్త హరికృష్ణ యూత్ అధ్యక్షునిగా ఇంజపూరి సాయి లను ఎన్నుకున్నారు తదుపరి కమిటీ సభ్యులుగా కాలనీల వారీగా నియమించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పోచమ్మ బోనాల ఉత్సవ సమితి నూతన అధ్యక్షుడు సంగీత్ మాట్లాడుతూ ఆగస్టు 13న జరిగే బోనాల ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి రెండవ డాక్టర్స్ కాలనీవాసులందరూ పాల్గొన్నారు.



# రంగసాయిపేట పోచమ్మ గుడి పెయింటింగ్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఈ శ్రావణమాసంలో పోచమ్మ బోనాలను, మహంకాళి బోనాలను, మడేలేయ బోనాలను ఘనంగా నిర్వహించుకోవాలని 42 డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ కోరారు. బోనాల పండుగలను పురస్కరించుకొని మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా రంగసాయిపేట పోచమ్మ దేవాలయంలో చేస్తున్న పెయింటింగ్ పనులను సోమవారం రోజున 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పరిశీలించినారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ ఈ శ్రావణమాసంలో నిర్వహించే బోనాల పండుగలకు రంగసాయిపేటలోని పోచమ్మ దేవాలయం, ఉర్సు చిన్న మహంకాళి దేవాలయం, బేస్తం చెరువు మడేలయ్య దేవాలయంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా పెయింటింగ్ పనులను చేయిస్తున్నామని తెలిపారు. ఈ బుధవారం రోజున రంగసాయిపేట పోచమ్మ దేవాలయంలో, చిన్న మహంకాళి దేవాలయంలో వడ్ల, కమ్మరి, కుమ్మరి కులస్తులవారు తొలి బోనాలను సమర్పిస్తున్నారని అన్నారు. వీరు తొలి బోనాలు సమర్పించినాక డివిజన్ ప్రజలందరూ కూడా ఈ శ్రావణమాసంలో ప్రతి ఆదివారం బుధవారం రోజున బోనాల పండుగలను నిర్వహించుకోవచ్చునని తెలిపారు. అంతేకాకుండా మడేలయ్య దేవాలయంలో రంగసాయిపేట లోని రజక కులస్తులు శు క్రవారం రోజున బోనాల పండుగను నిర్వహించుకుంటున్నారని అన్నారు.

# దళిత యువకుడి దారుణ హత్య

## ప్రేమ వ్యవహారమే కారణం

చెన్నై,జులై28(నీలగిరి వార్త):

తమిళనాడులో 27 ఏళ్ల దళిత యువకుడిని దారుణంగా హత్య చేశారు. తూత్తుకుడికి చెందిన కవిన్ తిరునెల్వేలిలోని ఓ ప్రైవేటు- ఆస్పత్రి సమీపంలో హత్యకు గురయ్యాడు. కవిన్ ఒక ఐటీ- సంస్థలో పని చేస్తున్నాడు. అతడు కెటిసి నగర్‌లోని ఒక ప్రైవేటు- ఆస్పత్రిలో పని చేస్తున్న తన మాజీ స్కూల్ విధ్యార్థిని రిలేషన్‌లో ఉన్నట్లు- సమాచారం. అయితే వీరిద్దరి వివాహానికి అమ్మాయి కుటు-ంబసభ్యులు అంగీకరించలేదు. కానీ, కవిన్ మాత్రం ఆ అమ్మాయినే పెళ్లి చేసుకువాలని పట్టు-దలతో ఉండేవాడు. దీంతో ఆదివారం ఆమెను కలిసేందుకు ఆమె పని చేస్తున్న ఆస్పత్రికి వెళ్లాడు. అక్కడ ఉన్న అమ్మాయి సోదరుడు సుర్జీత్.. కవిన్‌ని అడ్డుకున్నాడు. దీంతో వీరిద్దరి మధ్య కొంత సేపు వాగ్వాదం జరిగింది. కోపం భరించలేకపోయిన సుర్జీత్.. ఆస్పత్రికి 200 మీటర్ల దూరంలో కవిన్‌ను కొడవలితో నరికి హత్య చేసి అక్కడి నుండి పారిపోయాడు. ఆ తర్వాత పాలయంకొ-ట్ట÷టె పోలీసు స్టేషన్‌కి వెళ్లి సుర్జీత్ లొంగిపోయాడు. అయితే తమకు న్యాయం జరిగే వరకూ మృతదేహాన్ని తీసుకోమని కెవిన్ కుటు-ంబసభ్యులు ఆందోళన చేశారు. సుర్జీత్‌తో పాటు- పోలీస్ శాఖలో పని చేస్తున్న అతడి తండ్రి శరవణన్, తల్లి కృష్ణకుమారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని వాళ్లు డిమాండ్ చేస్తున్నారు.

# శ్రీ కోదండ రామాలయంలో ఆండాళ్ తిరునక్షత్ర మహోత్సవం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

సోమవారం ఉదయం 11 గంటలకు స్థానిక శ్రీ కోదండ రామాలయంలో ధర్మాచార్య చల్లా వెంకట్ రెడ్డి శోభారాణి దంపతులు ఆలయ కమిటీ చైర్మన్ జినుకల సురేష్ వారి ఆధ్వర్యంలో వికాస తరంగిణి వారి సౌజన్యముతో శ్రీ నీలా దేవి ఆండాళ్ అమ్మవారి తిరునక్షత్రం పురోహితులు ఎస్పీ. శ్రీనివాస స్వామి, రంగనాథ స్వామి, కృష్ణ చైతన్య వార్ల మధ్య విశ్వక్సెన ఆరాధన గోదా అమ్మవారికి పంచామృత అభిషేకం, విశేష వస్త్ర అలంకరణ తొపాటు వచ్చిన భక్తుల అందరికి అర్చన చేశారు, అశోక నగర్ మహిళ భక్తులు విటి సభ్యులు వడిబియ్యం సమర్పించారు, వికాస తరంగిణి సభ్యులు మహిళలు తోలుత శ్రీ విష్ణు, లక్ష్మి, శ్రీకృష్ణా, రంగనాథ శ్రీ గోదా నీలా దేవి శత నామార్చన, ముప్పది తిరుప్పావై పాశురాలు అనుసంధించారు, ఆనంతరం ఆలయము చుట్టూ శ్రీ గోదాదేవి పల్లకి సేవ మహిళలు విటి సభ్యులచే ఉయ్యాల జంపాల పాటలతో కనుల విందుగా చేశారు, ఆనంతరం తీర్థ ఘోస్టి తొ కార్యక్రమం సుసంపన్నం ఐనది ఇట్టి వేడుకలకు అశోక నగర్ గ్రామస్థులు, వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.



# గోల్కొండ పరిధిలో చిరుత

## సిసి కెమరాకు చిక్కిన దృశ్యాలు

హైదరాబాద్,జులై28(నీలగిరి వార్త):

నగర శివార్లలోని గండిపేట్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు గతవారం రోజులుగా చుక్కలు చూపిస్తున్న చిరుత గోల్కొండ ఆర్మీ పరిధిలోని ఇబ్రహీంబాగ్‌లో ప్రత్యక్షమయ్యింది. లంగర్‌హౌజ్-నార్సింగి ప్రధాన రహదారిలో ఆర్మీ సెంటర్ సమీపంలో ఆదివారం రాత్రి చిరుతపులి రోడ్డు దాటుతుండగా గమనించిన ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించగా, సిసి కెమెరాలను పరిశీలించి నిర్ధారణ చేసుకున్న పోలీసులు పరిసర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. గతవారం రోజులక్రితం మంచిరేవులలో ఓ కొండపై చిరుతపులి కూర్చోగా, సమీపంలోని ఓ విల్లా వాసులు గమనించి ఫోటోలు తీసి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో రంగంలోకి దిగిన అటవీశాఖ అధికారులు గ్రేహౌండ్స్ సమీపంలో 4 బోన్‌లు, సిసి కెమెరాలను ఏర్పాటు-చేశారు. వారంరోజులుగా పరిసర ప్రాంతాల్లో వెదికినా చిరుత పులి ఆచూకి లభించలేదు. అయితే, ఆదివారం రాత్రి ఇబ్రహీంబాగ్ సమీపంలో ప్రధాన రోడ్డు దాటుతుండగా ప్రయాణికుల కంటబడింది. దీంతో స్థానికప్రజలు ఆందోళన చెందుతున్నారు. మంచిరేవుల, బైరాగిగూడ, నార్సింగి,ఇబ్రహీంబాగ్ పరిసర ప్రాంతా ల్లోనే చిరుతపులి సంచరిస్తున్నట్లు-గా అటవీశాఖ అధికారులు వలవేసి పట్టు-కునేందుకు మరిన్ని బోన్‌లు ఏర్పాటు-చేస్తున్నారు. పరిసర ప్రాంతాల ప్రజలూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు, అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. చిరుతపులి సంచారం మంచిరేవుల,నార్సింగి వాసులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. మంచిరేవుల సమీపంలో ఉన్న పార్కుసైతం తాళం వేశారు. ఔటర్ సర్వీసు రోడ్డుపై ప్రయాణించాలంటేనే ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## డీజే సౌండ్ సిస్టం యాజమానులకు అవగాహన

### ఆర్మూర్ ప్రాంత గణేష్ మండపాల భక్తులకు అవగాహన

**నీలగిరి వార్త: (జూలై 28)**



ఆర్మూర్ ప్రతినిధి ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం రోజు ఎస్ హెచ్ ఓ సిఐపి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యం లో డీజే సౌండ్ సిస్టం యాజ మానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వినాయక చవితి ఉత్సవాలకు డిజె సౌండ్ సిస్టం లను జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు నడపరాదని తెలియజేశారు. వినాయక మండపాలు పెట్టేవారు మీకేమైనా అడ్వాన్సుగా బుకింగ్ చేసుకుంటే వాటిని వెంటనే రద్దు చేసుకోవాలని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిప్రపత్తులతో నిర్వహించాలి కానీ అధిక ధ్వని డిజె సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి వృద్ధులకు విఘాతం కల్పించకూడదు.

## గోకుల్ గో సేవా సంత ఆధ్వర్యంలో నాగుల పంచమి సందర్భంగా ఆవు పాలు పంపిణీ

**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి**

గోకుల్ గో సేవ సమితి ఆధ్వర్యంలో మరియు ఉచిత ఆవు పాల పంపిణీ జరుగుతుంది అని మరియు సమస్త పట్టణ వాసులు ఈసందర్భంగా అవకాశం ఉపయోగించుకోవాలని కోరుతున్నము అని ఈ కార్యక్రమంలో గోకుల్ గో సేవ అధ్యక్షులు తడుపునూరి రామ్మోహన్, కన్వీనర్ మాదాని శ్రీధర్ గుప్త,కౌటిటక శంకర్ , రాజశేఖర్, దయాకర్, బాల్ కిషన్, రామ్, గో సేవా సభ్యులు పాల్గొనడం జరిగింది.




## ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు ఎకోక్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్లలో ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు ఎకో క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యం లో ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవం సందర్భం గా పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై అవగాహనా కార్య క్రమాన్ని నిర్వ హించారు ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.శంకర్ మాట్లాడుతూ ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవం యొక్క ప్రాముఖ్య తను విద్యార్థులకు వివ రించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ అసమతుల్యత కు మానవుని చర్యలే కారణమని దీనివల్ల సహజ వనరుల కొరత ఏర్పడుతుందని భవిష్యత్తు లో ఎన్నో విపరీత పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని తెలుపుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపు నిచ్చారు ఇందులో యువత భాగస్వామ్యం వహించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా లావణ్య ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రామ్ అధికారి శ్రీమతి మార్కొండ శకుంతల ఎకో క్లబ్ కో ఆర్డినేటర్ డా కరుణ అకడమిక్ కో ఆర్డినేటర్ డా ప్రసాద్ టీఎస్కేసీ కో ఆర్డినేటర్ డా.కృష్ణ ప్రసాద్ నర్సయ్య అధ్యాపక బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో కాంగ్రెస్ నాయకుల కుటుంబ సమేత దర్శనం.

### ప్రజల శ్రేయస్సు, పాడి పంటల ఉజ్వల భవిష్యత్తు కోసం పరమశివునికి ప్రార్థనలు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**



ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల పేట గ్రామంలో ఉన్న పవిత్ర శైవక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు. గ్రామస్తుల ఆహ్వానానికి స్పందనగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, తిమ్మారెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి తదితరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సన్నిధిని చేరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను అందుకొని, భక్తులతో కలిసి స్నేహపూర్వక వాతావరణంలో అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజల సుఖసంతోషాలు, సంపదలతో నిండిన జీవితం, పాడిపంటలతో సంపన్నత కోసం వారు పరమశివుడిని ప్రార్థించారు. ఈ భక్తిపూరిత కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఘంటసాయిలు, గ్రామ ప్రముఖులు గణపతి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తుల ఆతిథ్యానికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మరింత సాన్నిహిత్యం, విశ్వాసం కలిగేలా ఈ పర్యటన ఆదర్శంగా నిలిచింది. భక్తి, సేవా భావం, సామాజిక సమరసతతో కూడిన ఈ సందర్శన వృద్ధి, అభివృద్ధికి మార్గం చూపించనుంది.

## స్థానిక సంస్థల ఎన్నికల కొరకు ప్రతి ఒక్క కార్యకర్త గ్రామాల్లో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేయాలి

-బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ - ముఖ్య అతిథిగా నాయకులు ప్రతాప రామకృష్ణ

హరిహర వీరమల్లు సినిమా సనాతన ధర్మాన్ని చక్కగా వివరించడం జరిగింది

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కొరకు ప్రతి ఒక్క కార్యకర్త గ్రామాల్లోకి వెళ్లి బిజెపి కార్యకర్తలను గెలిపించుకోవడానికి కృషి చేయాలని పిలుపునియ్యడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రతాప రామకృష్ణ విచ్చేసి గ్రామ గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని తెలియజేశారు ఈ సందర్భంగా బుధవారం రోజున అనగా 30 జులై రోజున హరిహర వీరమల్లు సినిమా సనాతన ధర్మాన్ని చక్కగా వివరించడం జరిగింది హిందుత్వం ఐక్యత ఎంత అవసరమో తెలియజేస్తున్న సినిమాను అని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నాలుగు షోలు ఉచిత ప్రదర్శన ఇవ్వడం జరుగుతుందని పట్టణంలోని అందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని కుటుంబ సమేతంగా ఈ సినిమాను వీక్షించి హిందు ధర్మం సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు పాత్రులు కాగలరని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందూరు పంతం ఇందిరమ్మ రాజ్యం అంతం

-లోకల్ 'వార్' వన్ సైడ్, కాంగ్రెస్, బీజేపీ పతనం డిసైడ్ -స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్ హీరో, కాంగ్రెస్ జీరో -కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్, బీఆర్ఎస్ క్లీన్ స్వీఫ్-హైదరాబాద్ ను "హైడ్రా" బాద్ గా మార్చిన సీఎం రేవంత్-రేవంత్ సర్కార్ మోసాలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహ జ్వాలలు -కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాతలు పెట్టేందుకు ప్రజలు రెడీ-రేవంత్ రెడ్డి గోబ్యాక్, కేసీఆర్ కమ్ బ్యాక్ అని నినదిస్తున్న గ్రామాలు-గాల్లో కలిసిన కాంగ్రెస్ ఎన్నికల హామీలు-యూరియా కోసం రైతులు గోసపడుతున్న వీసమంత చలనం లేని సర్కారు -పల్లెల్లో పడకేసిన పాలన, పారిశుద్ధ్యం లోపించి రోగాల వ్యాప్తి-ఎక్కడ చూసినా ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాల ఆగడాలే-నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నేతల దోపిడీ పర్వం-నిజామాబాద్ జిల్లా బీ ఆర్ఎస్ కంచుకోట-కాంగ్రెస్ పతనాన్ని ఇందూరు గడ్డ నుంచే శాసిస్తాం-కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసేవరకూ నిద్రబోం -ఒంటరిగానే పోటీ, వంద సీట్లతో మళ్లీ ప్రభుత్వ డ్యూటీ -ఏవో పార్టీల్లో బీ ఆర్ఎస్ విలీనం అంటూ చెత్త ప్రచారం-విలీనం కాదు కదా ఏ పార్టీతో పొత్తు కూడా పెట్టుకోం-బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మ, కాంగ్రెస్, బీజేపీలు ప్రేతాత్మలు-నన్ను రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్, బీజేపీ నేతల తప్పుడు ప్రచారం -కేసీఆర్ కోసం నా ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధం-త్వరలో జిల్లాంతా తిరిగి గులాబీ శ్రేణులను స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం చేస్తా-ఆపదకాలంలోనూ పార్టీ కోసం పోరాడుతున్న గులాబీ శ్రేణులకు పాదాభివందనం -బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**నీలగిరి వార్త :(జూలై 28 )**

**ఆర్మూర్ ప్రతినిధి**

ఇందూరు పంతం హింసాత్మక ఇందిరమ్మ రాజ్యం అంతం నినాదంతో పోరాడి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయాన్ని నమోదు చేస్తామని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ప్రకటించారు. నిజామా బాద్ లోని పార్టీ జిల్లా కార్యాల యంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోకల్ 'వార్' వన్ సైడ్, కాంగ్రెస్, బీజేపీల పతనం డిసైడ్ అని వ్యాఖ్యా నించారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్ హీరో, కాంగ్రెస్ జీరో అని ఆయన పేర్కొన్నారు.

**'కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్, బీఆర్ఎస్ క్లీన్ స్వీఫ్.**

రేవంత్ సర్కార్ మోసాలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహ జ్వాలలు పెల్లుబికుతున్నాయి. సరైన సమయంలో కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాతలు పెట్టేందుకు ప్రజలు రెడీగా ఉన్నారని జీవన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలు భరించలేక రేవంత్ రెడ్డి గోబ్యాక్, కేసీఆర్ కమ్ బ్యాక్ అని అన్ని గ్రామాలు నినదిస్తున్నా యన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు గాల్లో కలిసి పోయా యని, 420 హామీల అమలు ఊసే లేదని ఆయన ధ్వజమెత్తారు.రాష్ట్రంలో యూరియా, విత్తనాల కొరత తీవ్రంగా ఉందన్నారు. రైతుబంధు ఇవ్వకుండా అన్న దాతలకు ద్రోహం చేశారని, రేవంత్ పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని, పల్లెల్లో పాలన పడకేసిందని, పారిశుధ్యం లోపించి గ్రామాల్లో చెత్తా చెదారం, పందులు,దోమలు విహారం చేస్తూ వ్యాధులు ప్రబలుతున్నాయని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. చెత్త తరలించే ట్రాక్టర్లు డీజిల్ లేక తుప్పు పడుతు న్నాయని, ప్రకృతి వనాలు పచ్చదనం పోయి ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ తెలంగాణ కేసీఆర్ హయాంలో ఎట్లుండే ఇప్పు డెట్లుంది అని ప్రశ్నించారు. ఈనగాచి నక్కలపాలు చేసినట్లయిందని, పాలిచ్చే బర్రెనమ్మి తన్నే దున్నపోతును తెచ్చు కున్నట్లు యిందని ఆయన వ్యాఖ్యా నించారు. రేవంత్ ది దిక్కూచి లేని దిక్కు మాలిన పాలన అని మండిపడ్డారు. అవి నీతి, అణచివేత, కేసులు, అరెస్టులు, భూ కబ్జాలు తప్ప . అణాపైసంత అభివృద్ధి ఉందా? అని ఆయన నిలదీశారు. కేసీఆర్ హయాంలో ' ప్రతీ ఇంట్లో సంక్షేమం, ప్రతీ కంట్లో సంతోషం' వెల్లివిరియగారేవంత్ హయాంలో ' ప్రతీ ఇంట్లో సంక్షోభం, ప్రతీ కంట్లో విషాదం ఆవరించిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ దుర్నీతికి కేసీఆర్ పదేళ్ల ప్రగతి వైభవం మసకబారిందన్నారు.ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ పాతరే సిందని, కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ ఫ్యామిలీ తప్ప ఎవరూ సంతోషంగా లేరని ఆయన ఎద్దేవా చేశారు. పేదలకు రూ.4000 పెన్షన్ రావడంలేదని, ఆడబిడ్డలకు రూ.2500 ఇచ్చే మహాలక్ష్మి పథకం అమలు కావడం లేదని, అన్నదాతలకు రుణమాఫీ కాలేదని, రైతన్నలకు రూ.15,000 రైతుభరోసా ఎగ్గొట్టారని, మరణించిన రైతు కుటుం బాలకు రైతు బీమా రావడం లేదని, పేదింటి ఆడ బిడ్డలకు తులం బంగారం ఇవ్వడం లేదని, విద్యార్థి నులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇవ్వలేదని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందని ద్రాక్షగా మారాయని, ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని తుంగలో తొక్కారని,జాబ్ క్యాలెండర్ గోడలకు వేలాడుతున్నదని, రూ.4,000 నిరుద్యోగ భృతి గంగలో కలిసిందని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఇందిరమ్మ రాజ్యంలో బుల్డోజర్ మాత్రం ఇంటింటికి వచ్చి ప్రజల బతుకులను కూల్చివేస్తోందని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ పదేళ్ల పాలన తెలంగాణ ప్రజలకు స్వర్ణ యుగం కాగా, రేవంత్ పాలన రాతి యుగాన్ని తెచ్చిందని ఆయన చెప్పారు. హామీ ఇవ్వక పోయినా 13 లక్షల మంది పేదింటి ఆడపిల్లలకు 11,000 కోట్లు ఖర్చుపెట్టి కళ్యాణ లక్ష్మి పథకం అమలు చేసిన ఘనత కేసీఆర్ దన్నారు. రైతుబంధు, రైతు బీమా, ఉచిత చేప పిల్లల పంపిణీ, ఉచిత గొర్రెల పంపిణీ, కేసీఆర్ కిట్టు, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టు, కంటి వెలుగు, అమ్మ ఒడి హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం ఇలా అనేక పథకాలు



చెప్పకపోయినా అమలు చేశామన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి, కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులు, 24గంటల కరెంట్, ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీళ్లు, మెరుగైన వైద్యం, సర్కారు విద్యా సంస్థలలో సౌకర్యాలు, ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు, పెన్షన్లు మళ్లీ కావాలంటే మళ్ళీ బీ ఆర్ఎస్ రావాలని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ తీసుకెళ్ళుతామని, పదేళ్ల బీ ఆర్ఎస్ పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు విడమర్చి వివరిస్తామని ఆయన వెల్లడించారు. కాగా నిజామాబాద్ జిల్లాలో ఎక్కడ చూసినా ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాల ఆగడాలే కనిపిస్తున్నా యన్నారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నేతల దోపిడీ పర్వం కొనసాగు తోందన్నారు. నిజామాబాద్ జిల్లా నుంచే కాంగ్రెస్ పతనం నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ కంచుకోట అని, కాంగ్రెస్ పతనాన్ని ఇందూరు గడ్డ నుంచే శాసిస్తామని జీవన్ రెడ్డి హెచ్చ రించారు. కేసీఆర్ ను మూడోసారి ముఖ్య మంత్రిని చేసేవరకూ నిద్రబోమన్నారు. ఒంటరిగానే పోటీ చేసి వంద సీట్లతో మళ్ళీ ప్రభుత్వం ఏర్పాటు చేసి డ్యూటీకెక్కుతా మన్నారు. ఏవో పనికిమాలిన పార్టీల్లో బీ ఆర్ఎస్ విలీనం అంటూ చెత్త ప్రచారం చేస్తు న్నారని ఆయన మండిపడ్డారు. విలీనం కాదు కదా ఏ పార్టీతో పొత్తు కూడా పెట్టుకోమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మ అని, కాంగ్రెస్, బీజేపీలు ప్రేతాత్మలు అని, అవి తెలం గాణకు పట్టిన శనిగొట్టుపార్టీలని ఆయన ధ్వజమెత్తారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేని కాంగ్రెస్, బీజేపీ నేతలు ఒక పథకం ప్రకారం తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ కోసం తన ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధమన్నారు.త్వరలో జిల్లాంతా తిరిగి స్థానిక పోరుకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తా ఇదిలా ఉండగా తాను త్వరలో జిల్లాంతా తిరిగి గులాబీ శ్రేణులను స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం చేస్తానని జీవన్ రెడ్డి ప్రకటించారు. ఆపదకాలంలోనూ పార్టీ కోసం పోరాడుతున్న గులాబీ శ్రేణులకు పాదా భివందనం చేస్తున్నానని ఆయన పేర్కొ న్నారు. ఇందిరమ్మ రాజ్యం వద్దు కేసీఆర్ రాజ్యం ముద్దు అన్నది తెలంగాణ ప్రజల నినాదంగా ముందుకు పోతా మన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేస్తోన్న మోసాలను ఎండగడు తామన్నారు. రేవంత్రెడ్డి ప్రభుత్వ అవినీతి, అప్రజా స్వామిక విధానాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్ళుతాం తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ కారు, కేసీఆర్ రావాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లాతో బీఆర్ఎస్ ది పేగు బంధం నిజామాబాద్ జిల్లాతో బీఆర్ఎస్ ది పేగు బంధమని జీవన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి తొలి అధికార పదవినందించిన చరిత్ర నిజామా బాద్ జిల్లాదేనని గుర్తు చేశారు. సంతోష్ రెడ్డిని జిల్లాపరిషత్ ఛైర్మన్ ను చేసు కొని బీ ఆర్ఎస్ విజయానికి శ్రీకారం చుట్టిన చరిత్ర నిజామాబాద్ జిల్లాకు దక్కిం దన్నారు. కేసీఆర్ ను మూడోసారి సీఎం చేయడంలోనూ నిజామాబాద్ జిల్లాదే ప్రధాన పాత్ర అని జీవన్ రెడ్డి పునరుద్ఘా టించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుజీత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్,మాస్త ప్రభాకర్, నక్కల భూమేష్,పూజ నరేంధర్, మెట్టు సంతోష్, రజనీష్,వెల్మల్ సురేష్, సుంకరి రవి,రంజిత్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలో లక్ష మందితో తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటెల్స్ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు

### మున్నూరు కాపుల ఐక్యత కోసం రాజకీయాలను సైతం వదిలేసా

### నాపై కుట్ర చేసేందుకే వేములవాడలో పలు కార్యక్రమాలు కానీ పూర్తిగా విఫలం

### మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. కొండ దేవయ్య పటేల్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

త్వరలో లక్ష మందితో మున్నూరు కాపు పటేల్ రాష్ట్ర అధ్యక్ష కమిటీ ఎన్నికలు ఒక లక్ష మంది కి ఓటు హక్కు ఇచ్చి ప్రజాస్వామ్యం పద్ధతిలో నిర్వహిస్తమనీ మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో సోమవారం మీడియా సమా వేశం నిర్వహించారు. వారు మాట్లా డుతూ వేముల వాడ ఇటీవల తెలంగాణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వ హించిన బోనాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా మున్నూరు కాపులు హాజరు కాలేదని, నాపై నమ్మకంతో బోనాల కార్యక్రమానికి హాజరు కాని రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు నాయకులు, జిల్లా అధ్యక్షులు అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపులకు కొండ దేవయ్య పటేల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నా పై కుట్ర చేయాలని చూసి వేముల వాడలో బోనాల నిర్వహించి వారు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. బోనాలు నిర్వహించేందుకు దేశం నలు మూలల నుండి వేములవాడకు ఎంతో మంది భక్తులు వచ్చినట్లే మీరు వచ్చారు తప్ప రాజన్న సిరిసిల్ల మున్నూరు కాపు పటేళ్ల ఐక్యత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పటేళ్ల ఐక్యతను మీరేం ఏమీ చేయలేరు అన్నారు. పట్టణంలో 600 కార్లతో ర్యాలీ



నిర్వస్తామన్న మీ ఆలోచనకు కనీసం 60 కార్లు కూడా రాలేదని విమర్శించారు. పటేల్ సంఘం ఆధ్వర్యంలో త్వరలో లక్ష మందితో ఎన్నికలు నిర్వహిస్తామని మూడు తరాల మున్నూరు కాపు కులము అని కుల సంఘము నుండి ఆధారాలు చూపించి మున్నూరు కాపులు ఎవరైన రాష్ట్ర అధ్యక్షుడిగా పోటీ చేయవచ్చని తెలిపారు. త్వరలో మున్నూరు కాపు పటేల్ రాష్ట్ర కౌన్సిల్ ఏర్పాటు చేస్తామని చెప్పినారు అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరు కాపులు ఎక్కువ సంఖ్యలో పోటీ చేసి రాజకీయంగా ముందుకు వెళ్లాలని సూచించారు. రాష్ట్ర క్యాబినేట్ లో మంత్రి పదవి ఆది శ్రీనువాసు ప్రభుత్వ విప్ కి వచ్చేల కాపులందరూ రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మన డిమాండ్స్ సాధించకోవాలని అలాగే ప్రతి మున్నూరు కాపు పటేల్ సభ్యుడు స్థానిక ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా గెలించుకోవాలని మన మున్నూరు కాపు పటేల్ అభ్యర్థుల గెలుపు కోసం గ్రామ స్థాయిలో పనిచేయాలని తెలిపారు

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.